ప్రజాశక్తి

శనివారం 15 నవంబర్ 2025 — 8 పేజీలు



ఎన్‌టిఆర్




కృష్ణా

గుప్పుమంటున్న గంజాయి

• కృష్ణాలో పెరుగుతున్న కేసులు • పట్టుబడుతున్నా ఆగని రవాణా

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

మత్తులో పడిన కుటుంబాలు చిత్తయిపోతున్నాయి. ఊరూరా బెల్ట్ షాపులు విస్తరించాయి. మరోపక్క గంజాయి రవాణా నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నట్టు ప్రభుత్వం చెపుతున్న మాటలు నీటిమూటలవుతున్నాయి. తాజాగా రాజధాని ప్రాంతం అమరావతికి కూతవేటు దూరంలోని కృష్ణాజిల్లా పెనమలూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్త ఆటోనగర్‌లో ఓ గోడౌన్ వద్ద, దీనికి కొద్ది రోజుల క్రితం గుడివాడ రైల్వే స్టేషన్లలో పెద్ద మొత్తంలో గంజాయి పట్టుబడటం ఇందుకు నిదర్శనంగా నిలుస్తుంది. ఇటీవల ఒడిస్సా నుండీ దిగుమతి చేసుకుని యూపీకి సరఫరా చేయడానికి సిద్ధంగా ఉంచిన రూ.1.20 కోట్ల విలువైన 243 కిలోల గంజాయిని పెనమలూరు స్టేషన్ పరిధిలో ఈగల్ బృందాలు దాడిచేసి పట్టుకున్నాయి. ఐదు వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. రెండేళ్లుగా కొత్త ఆటోనగర్ గోడౌన్ నుండీ అవనిగడ్డ ప్రాంతానికి చెందిన వ్యక్తి పోలీసుల కళ్లు కప్పి గంజాయి రవాణాకు పాల్పడుతున్నాడని పోలీసులు గుర్తించారు.



నాలుగు నెలల కాలంలో 2025 ఆగస్టు నుండి కష్ణాజిల్లా పోలీస్ యంత్రాంగం దాడులు నిర్వహించి గంజాయి విక్రయిస్తున్న 21 మందిని అరెస్టు చేశారు. రూ.62 వేల విలువైన 9.501 కిలోల గంజాయి, గ్రాము కొకైన్, గంజా మొక్క స్వాధీనం చేసుకున్నారు. ఆరు కేసులు నమోదు చేశారు. గంజా కేసుల్లో నేరం చేసిన నేరస్థుల కదలికలపై పోలీసులు నిఘా పెట్టారు. మొత్తం 407 మందిపై హిస్టరీ షీట్లు తెరిచారు. గుడివాడ -విజయవాడకు వెళ్లే రైళ్లలో ఐదు సార్లు తనిఖీలు నిర్వహించి 23.5 కిలోలు గంజాయి జప్తు చేశారు. ఐదుగురుని అరెస్టు చేశారు. 1223 దుకాణాలు తనిఖీ చేశారు. 1272 కేసుల్లో మొత్తం రూ.1,10,100/- జరిమానా విధించారు..పోలీసులు ఎంత నిఘా పెట్టినా.. ఎన్ని దాడులు నిర్వహించిన వారి కళ్లుగప్పి రకరకాల మార్గాలను అమ్మకందార్లు ఎంచుకుంటున్నారు. ఈ నేపథ్యంలో వీటి నియంత్రణలో అధికార యంత్రాంగం మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవశ్యకతను ఈ సంఘటనలు తేటతెల్లం చేస్తున్నాయి.

గంజాయి ప్రమాదంపై అవగాహన

విద్యార్థులలో మాదక ద్రవ్యాల వినియోగం నష్టాల గురించి అవగాహన కల్పించడానికి గ్రామాలు, పట్టణాలు, ప్రముఖ ప్రదేశాలు, విద్యా సంస్థల్లో సంబంధితపోలీస్ అధికారుల సమన్వయంతో అవగాహన శిబిరాలు నిర్వహిస్తున్నారు. జిల్లాలో కళాశాలలు, పాఠశాలల్లో మొత్తం 326 ఈగల్ క్లబ్ లు ఏర్పాటు చేశారు. గత మూడు నెలల్లో 929 పాఠశాలలు, కళాశాలలు పోలీసు అధికారులు సందర్శించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.

దాళ్వాకు నీరివ్వాలని
రోడ్డెక్కిన రైతులు
జాతీయ రహదారిపై రాస్తారోకో



బంటుమిల్లి మండలం పెందుర్రు గ్రామ సమీపంలో కత్తిపూడి - ఒంగోలు జాతీయ రహదారిపై బైఠాయించి నిరసన తెలుపుతున్న బంటుమిల్లి, కృత్తివెన్ను మండలాల రైతులు.

నేడు బిర్సా ముండా జయంతి సభ

ప్రజాశక్తి-విజయవాడ : ఆదివాసీ సమరయోధుడు బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా శనివారం ఉదయం 11 గంటలకు నగరంలోని సిపిఎం రాష్ట్ర కార్యాలయంలో నివాళి కార్యక్రమం జరుగుతుందని పార్టీ ఆఫీసు కార్యదర్శి జయరామ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొంటారని తెలిపారు.



ప్రజా రచయిత అందెశ్రీకి నివాళులర్పిస్తున్న సాహితీ, సాంస్కృతిక, ప్రజా సంఘాల నాయకులు

అందెశ్రీకి ఘన నివాళి

ప్రజాశక్తి - విజయవాడ

సాహితీ, సాంస్కృతిక, ప్రజా సంఘాల ఆధ్వర్యాన శుక్రవారం ప్రజా రచయిత అందెశ్రీకి ఘన నివాళులర్పించారు. విజయవాడ లెనిన్ సెంటర్లో ఆయన సంతాప సభ జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ మాట్లాడుతూ సమాజంలో నెలకొన్న రుగ్మతలు, సమస్యలపై తన కలాన్ని, గళాన్ని అందెశ్రీ ఎక్కుపెట్టారని అన్నారు. జనసాహితి దివి కుమార్ మాట్లాడుతూ రచయితలు పాలకుల పక్షమా, ప్రజల పక్షమా అన్నది తేల్చుకోవాలన్నారు అందెశ్రీ ప్రజల పక్షాన అనేక రచనలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో పిఎన్‌ఎం రాష్ట్ర కార్యదర్శి ఎస్.అనిల్ కుమార్, సీనియర్ నాయకులు జగన్, ఎపి పిఎన్‌ఎం రాష్ట్ర అధ్యక్షులు చంద్రనాయక్, జాషువా సాంస్కృతి వేదిక కార్యదర్శి గుండు నారాయణ, సాహితీ స్రవంతి రాష్ట్ర కార్యదర్శి వొరప్రసాద్, ఎంబివికె బాధ్యులు యువి.రామరాజు, కామ్రేడ్ జీఆర్‌కె పోలవరపు సాంస్కృతిక వేదిక నాయకులు గోళ్ల నారాయణరావు, విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ అధ్యక్షులు మనోహర్ నాయుడు, చింతా వెంకటేశ్వర్లు తదితరులు కార్యక్రమం పాల్గొని అందేశ్రీకి ఘన నివాళులర్పించారు. సిపిఐ ఎన్‌టిఆర్ జిల్లా సిపిఐ కార్యదర్శి ధోనిపూడి శంకర్, ఆయా సంఘాల నాయకులు పిచ్చయ్య, నజీర్, శర్మ, దోనెపూడి సూరిబాబు, రామినేని రవి, జి.వి.రంగారెడ్డి, అరుణోదయ శ్రీనివాస్, అభ్యుదయ రచయితల సంఘం పరుచూరి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

సరస్వతి హత్యపై ఐద్వా నిరసన

నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : నగరంలో భర్త చేతిలో హత్యకు గురైన నర్స్ సరస్వతి కుటుంబ సభ్యులను శుక్రవారం ఐద్వా ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి కాజ సరోజ పరామర్శించారు. విజయవాడ ప్రభుత్వాస్పత్రి మార్చురీ వద్ద సరస్వతి కుటుంబ సభ్యులతో కలిసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సరోజ మాట్లాడుతూ నడిరోడ్డుపై సరస్వతిని ఆమె భర్త విజయ్ దారుణంగా హత్య చేసిన ఘటన ప్రజలను తీవ్ర భయభ్రాంతులకు గురిచేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలపై దాడులు మరింత పెరిగాయని, మహిళలకు ఇంటా బయటా కూడా రక్షణ లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. కళాశాలలకు, ఉద్యోగాలకు వెళ్లిన మహిళలు తిరిగి ఇంటికి చేరేవరకు నమ్మకం లేకుండా పోతోందన్నారు. ప్రేమ వివాహం చేసుకున్న సరస్వతి దళిత మహిళ కావడంతో భర్త కుటుంబం నుంచి వేధింపులు ఎక్కువగా ఉండేవని, భర్త సరిగా పనికి వెళ్లకుండా ఆమె జీతంపై ఆధారపడి డబ్బులు ఇవ్వకపోతే హింసించేవాడని తెలిపారు. ఇప్పటికే ఆమె పలుమార్లు నూజివీడు పోలీస్‌స్టేషన్‌లో కేసులు పెట్టారని, విడాకుల కేసు కోర్టులో నడుస్తుండగా ఆమె భర్త ఇంత దుర్మార్గానికి వడిగట్టాడని తెలిపారు. రెండేళ్ల కుమారుడిని తల్లీ తండ్రి లేని అనాథను చేశాడని ఆవేదన వ్యక్తం చేశారు. సరస్వతి కుటుంబానికి న్యాయం చేయాలని, కుమారుడికి ప్రభుత్వం నుంచి పరిహారం అందించాలని, నిందితుడు విజయ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జి.ఝాన్సీ, షకీలా, పార్వతి, బేబీ, నాగమణి, సరస్వతి కుటుంబ సభ్యులు, ప్రజాసంఘాల బాధ్యులు మహేష్ తదితరులు పాల్గొన్నారు.



అఖిల భారత సహకార వారోత్సవాల్లో భాగంగా మచిలీపట్నంలోని జిల్లా సహకార శాఖాధికారి కార్యాలయంలో పతాకాన్ని ఆవిష్కరిస్తున్న జిల్లా సహకార అధికారి చంద్రశేఖరరెడ్డి

సహకార వారోత్సవాలు ప్రారంభం

...వార్తలు లోపలి పేజీల్లో

పని చేయని స్కానింగ్

ప్రభుత్వాసుపత్రి ఆర్ఎంఒకు సిపిఎం వినతి

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్సిటీ

విజయవాడ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో గత మూడు రోజులుగా స్కానింగ్ పరికరాలు పనిచేయడం లేదని వెంటనే రోగులకు అందుబాటులోకి తీసుకురావాలని సిపిఎం తూర్పు నగర కార్యదర్శి పుప్పాల కృష్ణ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి ఆర్ఎంవో కు శుక్రవారం వినతిపత్రం అందచేశారు. అనంతరం కృష్ణ మాట్లాడుతూ వైద్యం కోసం దూర ప్రాంతాల నుండి వచ్చి, సమయానికి వైద్యం అందక రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. విజయవాడ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ప్రస్తుతం రెండు స్కానింగ్ కేంద్రాలు పని చేస్తున్నాయని, వీటిలో ఒకటి ప్రభుత్వం, రెండవది కాంట్రాక్ట్ సంస్థ నిర్వహిస్తున్నాయని తెలిపారు. గత మూడు రోజుల క్రితం సాంకేతిక, పరికరాల్లో లోపం కారణంగా ఈ రెండు స్కానింగ్ కేంద్రాలు పని చేయడం నిలిచిపోయాయని తెలిపారు. వైద్య పరికరాలు అందుబాటులో లేకపోవడంతో వైద్య సేవలు పొందకుండానే ప్రజలు వెనుదిరిగి వెళుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం తూర్పు నగర కమిటీ సభ్యులు ఎన్.నాగేశ్వరరావు, వి.బి.రాజు పాల్గొన్నారు.





200 మందికి వైద్య పరీక్షలు

విజయవాడ: ప్రపంచ మధుమేహ వ్యాధి దినోత్సవం సందర్భంగా పటమటలోని అనురాధ పాలీ క్లినిక్ కార్డియాక్ అండ్ డయాబెటిస్ కేర్ సెంటర్ అధ్వర్యంలో శుక్రవారం ఆసుపత్రిలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రక్తపరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఆస్పత్రి అధినేత డాక్టర్ ఎన్. మురళీకృష్ణ మాట్లాడుతూ ఈ నెల 14 నుంచి 30వ తేదీ వరకు తమ అనుపత్రిలో స్పెషల్ కార్డియాక్ సేవల ప్యాకేజి, ఇసిజి, 2డి ఎకో మొదలైన పరీక్షలపై ప్రత్యేక రాయితీలు అందిస్తున్నట్లు తెలిపారు. ఉచిత వైద్యశిబిరంలో సుమారు 200 మందికి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కారయక్రమంలో డాక్టర్ అనూరాధ తదితరులు పాల్గొన్నారు.

ఎర్రుపాలెం నుండి అమరావతికి రైల్వే లైను

భూ సేకరణ పనులు వేగవంతం

ప్రజాశక్తి-వీరులపాడు : ఎర్రుపాలెం నుండి అమరావతికి రైల్వే లైను ఏర్పాటుకు మండలంలోని ఆరు గ్రామాల్లో భూములు సేకరించడానికి అధికారులు సర్వే చేసి పైఅధికారులకు నివేదికలు పంపించారు. దీనికి సంబంధించి ఇప్పటికే 20ఎ నోటిఫికేషన్ జారీ చేశారు. ఎర్రుపాలెం నుండి నంబూరు వరకు రైలు మార్గానికి కావాల్సిన భూమిని సర్వే చేసి రైతుల పేర్లను విడుదల చేయడానికి రెవెన్యూ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. మండలంలోని చెన్నారావుపాలెం వద్ద, కంచికచర్ల మండలం పరిటాల వద్ద రైల్వే స్టేషన్ల ఏర్పాటుకు ప్రణాళిక రూపొందించారు. నందిగామ డివిజన్లోని రెండు మండలాల్లో ఎనిమిది గ్రామాల్లో రైల్వే లైను కొనసాగుతుంది. రైల్వే లైను వల్ల పంట పొలాలకు వెళ్లే రోడ్లు కోల్పోవడంతో రైతులు ఇబ్బందులకు గురయ్యే అవకాశాలు ఉన్నాయి. గ్రామాల్లో గ్రామ సభలు పెట్టి భిప్రాయం సేకరించి భూసేకరణ చట్ట ప్రకారంగా భూములు తీసుకుంటామని, రైతులకు నష్టం జరగకుండా చూస్తామని అధికారులు చెబుతున్నారు.

టాటా ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: టాటా ఈవీ, వోల్‌ట్రాన్ సంస్థ భాగస్వామ్యంతో నగరంలో ఛార్జింగ్ స్టేషన్ ప్రారంభించినట్లు సంస్థ సిఈవో బాలాజీ రాజన్ అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా 14 కొత్త టాటా ఈవీ మెగా ఛార్జర్ స్టేషన్లను ప్రారంభించిందని తెలిపారు. ఈవీ వినియోగదారులకు అపూర్వమైన సౌకర్యం, విశ్వసనీయత మరియు సవా హామీని అందించేలా రూపొందించబడ్డాయన్నారు. టాటా ఈవీ మెగాచార్జర్‌ల నెట్‌వర్క్‌ను దేశవ్యాప్తంగా 70కి పైగా క్రియాశీలక ప్రాంతాలకు పెంచుతుందని, ఈ కార్యక్రమం ద్వారా, టాటా.ఈవీ, ఛార్జింగ్ పాయింట్ నిర్వహణ సంస్థలతో (సిపివోలు) చురుకుగా భాగస్వామ్యం కుదుర్చుకుని, ప్రధాన అంతర్రాష్ట్ర మార్గాలు మరియు పట్టణ జనసమ్మర్థ ప్రాంతాలలో అతివేగ ఛార్జింగ్ దారులను (కారిడార్లను) ఏర్పాటు చేస్తోందన్నారు.



విజేతలకు బహుమతులు



ప్రజాశక్తి-నందిగామ: నందిగామ 16వ అదనపు జిల్లా జడ్జి పీ.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జాతీయ న్యాయ సేవ దినోత్సవం సందర్భంగా నందిగామ పట్టణంలో వివిధ పాఠశాలలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు జాతీయ చిల్డ్రన్స్ డే సందర్భంగా నందిగామ కోర్టు ప్రాంగణంలో బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం జిల్లా జడ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు అందరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని కోరారు. గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు కళాశాల అధ్యాపకులకు జిల్లా జడ్జి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోర్టు సూపర్నెంట్ పి. జీవన్ జ్యోతి, మట్టా ప్రసాద్, మన్నెం నారాయణరావు, స్టాఫ్ గంగా జ్యోతి,తదితరులు పాల్గొన్నారు.

బాలలకు బహుమతులు



ప్రజాశక్తి-విజయవాడ

నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం ది బెజవాడ బార్ అసోసియేషన్‌లో ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ వేడుకలకు బాల సదన్ నుంచి చిన్నారులను ఆహ్వానించి వారికి వ్యాసరచన డిబేట్ పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ప్రముఖ న్యాయవాది అయ్యప్ప చిన్నారులకు డ్రాయింగ్ బుక్స్ కలర్ పెన్సిల్స్ , ఆట వస్తువులు , బాలసదన్ వారు కోరిన విధంగా రెండు టేబుల్ ఫ్యాన్లు , పిల్లల పాల కోసం ఐదు లీటర్ల హాట్ ప్లాస్కులు బహుకరించారు. ఈ పోటీలకు సీనియర్ న్యాయవాది దిట్టకవి రామ్ చంద్, నకీబ్ అహ్మద్, సప్పు రమేష్ న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. న్యాయవాదుల డిబేట్లో మహిళా న్యాయవాది అయిన ఏ సరస్వతికి మొదటి బహుమతి, బాలికల విభాగంలో మహిళా న్యాయవాది దీప్తి కుమార్తె పి జోష్న శ్రియ ప్రథమ బహుమతి, బాలుర విభాగంలో ఎం డి ఫర్హాన్ షేక్ కరీం, బాల సదన్ నుంచి వచ్చిన బాలికలలో నిహారిక, రమ్య, సురక్ష బహుమతులు గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది టి వెంకట నవకమార్, బెజవాడ బార్ అధ్యక్షులు బాష, సీనియర్ న్యాయవాది జవహర్ డేవిడ్, భార్గవ్, బాల భాస్కర్ , పుప్పాల శ్రీనివాసరావు , డి శ్రీహరి పాల్గొన్నారు.

33వ డివిజన్ సత్యనారాయణపురంలోని పార్క్ దగ్గర కల చిత్తరంజన్ లైబ్రరీ వారోత్సవాల ప్రారంభ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు పాల్గొని వివిధ రకాల వేషధారణలో అలరించిన చిన్నారులకు బాలల దినోత్సవ సందర్భంగా బహుమతులను అందించారు. ఈ సందర్భంగా బొండా ఉమ మాట్లాడుతూ బాలల దినోత్సవం సందర్భంగా పిల్లలందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ... పిల్లల భవిష్యత్తుకు సంబంధించిన అనేక కార్యక్రమాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్నాయన్నారు. గ్రంథాలయ వారోత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయని, ప్రజలలో పుస్తక పఠనం పట్ల ఆసక్తిని పెంపొందించడమే వీటి ఉద్దేశ్యం అని అన్నారు. నిర్వాహకులు మాట్లాడుతూ... పెద్ద ఎత్తున గ్రంథాలయ వారోత్సవాలను పెట్టి, వారం రోజులు నిత్యం కార్యక్రమాలు జరిగేట్లు, పుస్తక ప్రదర్శనలు, రచయితలతో సమావేశాలు, పుస్తక సమీక్షలు, ఇతర సాహిత్య కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇన్‌చార్జి కార్లపాటి విజయకుమార్, డివిజన్ అధ్యక్షులు నాలం కోటేశ్వరరావు, కష్ణ ప్రసాద్, లైబ్రేరియన్ ప్రసాద్, ఏకేటిపి ప్రధానోపాధ్యాయులు ఉమర్ అలీ, దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం నెంబర్ బడేటి ధర్మారావు, చిలువేరు శ్రీనివాస్, నాగయ్య, రామలక్ష్మి, విజయలక్ష్మి, నిర్మల చౌదరి తదితరులు పాల్గొన్నారు.



పేరుమార్పు సవరణ

నా కుమారుడు పిల్లా చరిత్, S/o పిల్లా రాజగోపాల్, నివాసం : డోర్‌నెం.9-18-4, బావిపాముల రోడ్డు, బ్రాహ్మణవీధి, కొత్తపేట, విజయవాడ. ప్రస్తుతం నా కుమారుడి ఆధార్‌లో అతని పేరు పిల్లా చరిత్ అని నమోదు కాబడినది. ఇప్పుడు పుట్టినతేది సర్టిఫికేట్ ప్రకారం మార్పు చేయగా **పిల్లా చరిత్ పాత్రుడు** S/o **పిల్లా రాజగోపాల్ (Pilla Charith Patrudu, S/o Pilla Raja Gopal)** గా మార్పు చేయుట జరుగుతుంది. నేటి నుండి నా కుమారుడి పేరు **పిల్లా చరిత్ పాత్రుడు** గా పిలవబడును. ఆధార్‌లో మార్పుకొరకు

CHANGE OF FATHER NAME

I, Kalasani Devan Yadav, S/o. Kalasani Nageswara Rao, R/o. Door No.6-304-2, Janmabhumi Road, Nadim Tiruvuru, Tiruvuru mandal, NTR Dist. Andhra Pradesh-521 235 hereby declare that in my SSC Marks Memo my father name mentioned as Kalasani Nageswararao. I here by proposed to change my father's name as **Kalasani Gopala Nageswara Rao** in my educational records.

In the court of the Motor Vehicles Accident Claim Tribunal at Vijayawada
MVOP No. 210/2023

VII AdJ:
Smt. Soudolu Kanaka Mahalakshmi & others .... Petitioners
and
Mekhala Naveen & another ... Respondents

To,
Mekala Naveen S/o Raju, Owner cum Driver, D.No. 32-11-30C, Near CSI Church, RCM Church Road, Moghalrajapuram, Vijayawada- 520010

Please take notice that the matter is posted to 8-12-2025 for your appearence. The petitioners are filed above said OP due to accidental death of Narayana Rao. You will attended to the Hon'ble court at 10-30 AM on 8-12-2025, otherwise matter will be decided exparte.

Vijayawada
Dt.13-11-2025
N.Srinivasa Rao,
Advocate for Petitioners,
Cell : 9490291765

మహారాజశ్రీ విజయవాడ 4వ అదనపు జూనియర్ సివిల్‌జడ్జి కోర్టులో
ఓ.యస్.నెం. 820/2023

బిట్వీన్ :
Canara Bank, Nidamanuru Branch, Vijayawada, Rep by its Asst. Manager, Sri Naveen krishna Ganji .... Plaintiff
And
M/s Suji's Enter prises Rep by its Prop: V.Sujatha W/o Srinivasa Rao R/o D.No. 30-19-15, Chapalavari Street,Seetha Rampuram, Vijayawada-5. ....Defendants

పై నెంబరు దావా వాది బ్యాంకువారు మీపై దావా బాకీ రూ.7,63,246-50 పైసలుకు మరియు ఖర్చులు వగైరాలు రాబట్టుకొనుటకు దావా దాఖలు చేసివున్నారు. సదరు దావాలో మీకు ఎట్టి అభ్యంతరాలు వున్న యెడల తెలుపుకునే నిమిత్తం ది. 24-11-2025 వ తేదీ ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, లేక న్యాయవాది గారి ద్వారాగానీ హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానింప బడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

ఇట్లు
దాసు త్రివిక్రమ వ్యాస్,
వాది బ్యాంకు తరఫు న్యాయవాది,
స్వామి స్ట్రీట్, గాంధీనగర్,
విజయవాడ. **విజయవాడ - 520003.**
ది.10-11-2025 **సెల్: 98482 07621**

మహారాజశ్రీ విజయవాడ 2వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
E. P. No.73/2019.

Between:
Vemulapalli Sudakara Rao ...DHR/Plaintif
AND
Vemuri Rajya Lakhmi & 3 others ... JDR.SDifendens

TO.,
1) Vemuri Rajya lakhmi W/o (Late) Sai Krishna R/o Sri Surya Park View Apartments, Flat No.303, D.No.64-8-10/2, 3rd Flowr Raghava Nagar, PantaKaluva Road, Patamatalanka, Vijayawada -10.
2) Vemuri Anusha D/o (Late) Sai Krishna R/o Sri Surya Park View Apartments, Flat No.303, D.No.64-8-10/2, 3rd Floor Raghava Nagar, PantaKaluva Road, Patamatalanka, Vijayawada -10.
3)Vemuri Naga Madhu D/o (Late) Sai Krishna R/o Sri Surya Park View Apartments, Flat No.303, D.No.64-8-10/2, 3rd Flwor Raghava Nagar, PantaKaluva Road, Patamatalanka, Vijayawada -10.

పై నెంబరు E.P. లో మీరు JDRs అయిన మీకు నోటీసు పంపించిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. ఈ పేపరు ప్రకటన ద్వారా సదరు E.P. సంగతులు తెలియజేయవలసినదిగా కోర్టువారు అదేశించినారు. కావున ది. 21-11-2025 వ తేదిన కోర్టువారి ఎదుట స్వయంగా గాని, లేదా మీ యొక్క న్యాయవాది ద్వారా గాని హాజరు అయ్యి మీ యొక్క అభ్యంతరములు తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమున విచారించి తీర్మానించెదరని ఇందుమూలముగా తెలియపరచటమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది:21-11-2025

M.S. Khalid, B.Com.B.L
Advocate
54-12-39, Road No.1,
Radio Colony, ITI College Road,
VIJAYAWADA-520008.
Ph:9392111319

గ్రామ పంచాయతి కార్యాలయం, ముప్పాళ్ళ
చందర్లపాడు మండలం, యన్టీఆర్ జిల్లా
టెండర్ నోటీసు

ఆర్ ఓ సి నెం: 01/2025 **తేది : 14/11/2025**

యన్టీఆర్ జిల్లా, చందర్లపాడు మండలం ముప్పాళ్ళ గ్రామ పంచాయతి పరిధిలో వున్న వీధి దీపాలకు PWS ట్యాంక్ మోటారుకు హౌసింగ్ కాలనీ లో వున్న మోటార్ లకు గ్రామ సచివాలయం 1,2 కార్యాలయాల విద్యుత్ వినియోగానికి సరిపడా పంపిణి చేయుటకు గాను,50 KW సామర్థ్యం గల సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేయుటకు దండోరా మూలముగా టెండర్ దాఖలు చేయవలెనని తేది 06-11-2025 న తెలియపరచడమైనది, సదరు సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేయుటకు ఆసక్తి వున్న కాంట్రాక్టర్ వారు ముప్పాళ్ళ గ్రామ సచివాలయం 1 నందు టెండర్ దాఖలు చేయవలెను సదరు టెండర్ దాఖలు తేది 17-11-2025 ఉదయం 10:00 గంటల నుండి 11:30 గంటల వరకు సీల్డ్ టెండర్లు స్వీకరించబడును మరియు అదే రోజు మధ్యాహ్నం 12:00 గంటలకు హాజరైన టెండర్ దారుల సమక్షం లో సీల్డ్ టెండర్ తెరువబడును దాఖలు చేయు వారు ఈ క్రింది తెలిపిన విధముగా నిర్ణీత ధరావత్తు ముప్పాళ్ళ గ్రామ సచివాలయం 1 కార్యాలయంలో చెల్లించి తగు రసీదు పొంది,టెండర్ కు జత పరచి టెండర్ దాఖలు చేయవలెను. మిగిలిన నిబంధనలు మరియు వివరాలు కార్యాలయ పని వేళల యందు వచ్చి తెలుసుకొనవచ్చును. షరతులు వర్తించును పై టెండర్లు ఆమోదం తెలుపుటకు తుది నిర్ణయం పంచాయతి వారిది టెండరు తేదిన ప్రభుత్వం వారు సెలవు ప్రకటించిన యడల / అత్యవసర సమావేశం వున్న యడల మరుసటి రోజుకు కార్యాలయ పని వేళల యందు స్వీకరించబడును.

వ నెం	పని వివరము	టెండర్ ధరావత్తు
1.	50 KW సామర్థ్యం గల సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు 8 మీటర్లు షిఫ్టింగ్ తో కలుపుకుని	1000/- (తిరిగి ఇవ్వబడదు)

యం.సాయిరామ్, పంచాయతి కార్యదర్శి
ముప్పాళ్ళ గ్రామపంచాయతి

అంగన్‌వాడీ సెంటర్లను బలోపేతం చేయాలని వినతి

ప్రజాశక్తి-చల్లపల్లి : అంగన్వాడి సెంటర్లను ప్రీ స్కూల్ పిల్లలతో బలోపేతానికి చర్యలు తీసుకోవాలని, అంగన్వాడీ సెంటర్లు ప్రభుత్వ పాఠశాల విలీనం ఆపాలని కోరుతూ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ పిలుపుమేరకు అంగన్వాడి కార్యకర్తలు శుక్రవారం చల్లపల్లి సచివాలయం కానిస్టేబుల్ నాగలక్ష్మి కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా చల్లపల్లి సెక్టార్ లీడర్ చల్లపల్లి గంగాభవాని మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో పిల్లలు తగ్గిపోతున్నారని కారణం చూపి అంగన్వాడి కేంద్రాలను విలీనం చేయాలని ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారు. మూడు నుండి ఆరు సంవత్సరాల లోపు పిల్లలను అంగన్వాడీ కేంద్రాలలో నమోదు అయ్యేవిధంగా చూడాలని, ప్రైవేట్ కాన్వెంట్ లకు కూడా ప్రభుత్వం జీవో జారీ చేయాలని కోరారు. అంగన్వాడీలకు అదనపు పనులు అప్పగించరాదని, ఆన్ లైన్ వర్క్ తగ్గించాలని, మరణించిన అంగన్వాడి కార్యకర్తకు సహాయకురాలకు మట్టి ఖర్చులు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రీస్కూల్ పిల్లలకు తల్లికి వందనం అమలు చేయాలని మెనూ క్వాలిటీని పెంచాలని ప్రీస్కూల్ పిల్లలకు యూనిఫామ్ టై బెల్ట్ బూట్లు ఇవ్వాలని కోరారు. అంగన్వాడి వర్కర్స్ చల్లపల్లి గంగాభవాని, పుట్టి సత్యవతి, చిలక హేమలత, షేక్ ముంతాజ్ బేగం, సిఐటియు మండల కన్వీనర్ మహ్మద్ కరిముల్లా తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కంకిపాడు :** అంగన్వాడి సెంటర్లో పిల్లలు తగ్గుతున్నారనే నెపంతో స్కూళ్లలో అంగన్వాడీలను విలీనం చేయడం ఆపాలని అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో తాడిగడప మున్సిపల్ కమిషనర్ నజీర్‌కు వినతిపత్రం అందించారు. సిఐటియు పెనమలూరు మండల నాయకులు షేక్ కాసిం,లక్ష్మీ ప్రసన్న అంగన్వాడి వర్కర్స్ హేమలత,అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి మచిలీపట్నంఅర్బన్ :** అంగన్వాడి సెంటర్లలో పిల్లలకి ఇచ్చే మెనూ పెంచాలని అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంగత రమాదేవి డిమాండ్ చేశారు. శుక్రవారం అంగన్వాడి సెంటర్లను ప్రీ స్కూల్ పిల్లలతో బలోపేతం చేయాలన్నారు. అనంతరం మచిలీపట్నం 25వ డివిజన్ సచివాలయ కార్యదర్శి కి వినతిపత్రం సమర్పించారు.



కంకిపాడు మండలంలో వినతిపత్రం అందిస్తున్న అంగన్‌వాడీలు

ఆటోను ఢీకొన్న మినీవ్యాను

ప్రజాశక్తి-కోడూరు : కోడూరు గ్రామపంచాయతీ పరిధిలోని కృష్ణాపురం గ్రామ సమీపాన కూరగాయల ఆటో ఆగి ఉండడంతో అవనిగడ్డ నుండి కోడూరు వస్తున్న కూరగాయల మినీ వ్యాన్ ఢీకొనడంతో ఆటో కోడూరు ప్రధాన రహదారి పక్కన గల డ్రైనేజీ వైపు పడిపోవడంతో కూరగాయలన్నీ చెల్లాచెదురుగా పడ్డాయి. ప్రాణాపాయం తప్పడంతో వాహనదారులు ఊపిరి పీల్చుకున్నారు.

భార్యపై దాడి

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : మచిలీపట్నం శ్రీనివాస్ నగర్‌కు చెందిన వివాహితపై ఆమె భర్త అనుమానంతో దాడి చేశాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శ్రీనివాస్ నగర్‌కు చెందిన వివాహితపై భర్త సాంబయ్య కత్తితో కాల్చి వాతలు పెట్టాడు. వాతలే కాకుండా వీపుపై, చేతులు, కాళ్ల పై సుత్తితో దాడి చేసి సైకోగా ప్రవర్తించాడు. అత్త ,భర్త చెర నుండి ఆమె తప్పించుకొని విషయాన్ని తల్లిదండ్రు లకు చెప్పింది. దీంతో తల్లిదండ్రులు కూతురును ప్రభుత్వాసుపత్రిలో చేర్పించి చికిత్స చేయిస్తున్నారు. భర్త సాంబయ్య, అత్త మంగమ్మపై మచిలీపట్నం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కూచిపూడి ఎస్ఐ విశ్వనాథ్ బదిలీ

ప్రజాశక్తి-మొవ్వ : పామర్రు సర్కిల్లోని కూచిపూడి పోలీస్ స్టేషన్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న కేవిఎస్ విశ్వనాథ్ ఆకస్మికంగా బదిలీ అయ్యారు. ఆయన ఈ ఏడాది మార్చి 19న కూచిపూడి పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా బాధ్యతలు చేపట్టారు. పశ్చిమగోదావరి జిల్లాకి బదిలీ అయిన విశ్వనాథ్ గురువారం రాత్రి రిలీవ్ అవ్వగా పామర్రు ఎస్సై రాజేంద్రప్రసాద్ ఇన్చార్జిగా బాధ్యతలు తీసుకున్నారు. కాగా ఎస్సై ఆకస్మిక బదిలీకి కారణాలు తెలియలేదు.

మండవ జానకిరామయ్యకు నివాళి



ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : విజయ డెయిరీకి సుదీర్ఘ కాలంగా సేవలందించిన మాజీ ఛైర్మన్ మండవ జానకి రామయ్య ఆత్మకు శాంతి చేకూరాలని విజయ కృష్ణ మిల్క్ యూనియన్ డైరెక్టర్ వల్లభనేని బాబూరావు అన్నారు. మండలంలోని కవుతరం పాల ఉత్పత్తిదారుల సేవా కేంద్రం వద్ద శుక్రవారం జానకి రామయ్య సంతాప సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విజయ డైరీ అభివృద్ధికి ఎంతగానో కష్టపడి పాడి రైతులకు సహాయ సహకారాలు అందించిన గొప్ప వ్యక్తి జానకి రామయ్య అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గుడ్లవల్లేరు విజయ చిల్లింగ్ సెంటర్ మేనేజర్ గోపీనాథ్, నీటి సంఘం అధ్యక్షులు మల్లిపెద్ది సుబ్రహ్మణ్యం, పిఏసిఎస్ అధ్యక్షులు యుగంధర్ పాల్గొన్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-పామర్రు : ఆపదలో అపన్న హస్తంలా ముఖ్యమంత్రి సహాయనిధి పేదలను ఆదుకుంటుందని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అన్నారు. శుక్రవారం నాడు సీఎంఆర్ఎఫ్ నుండి వచ్చిన నగదు చెక్కులను ఎమ్మెల్యే బాధితుల గృహలకు వెళ్లి తన చేతుల మీదుగా అందించారు. పామర్రు గ్రామానికి చెందిన బొల్లా నాగలక్ష్మి కి 25,166 రూపాయల నగదు చెక్కును,వేముల ఉదయ్ కిరణ్ కు 85,090 నగదు చెక్కును,చొప్పకట్ల రమేష్ కు 75,734 రూపాయల నగదు చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, జిల్లా టిడిపి ప్రచార కార్యదర్శి చాట్ల పెద రమేష్, నిడుమోలు లాక్ కమిటీ అధ్యక్షుడు వీరంకి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-కోడూరు : రైతులు పండించిన ప్రతి ఒక్క గింజను కూడా రైతు సేవ కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తామని కోడూరు పిఎసిఎస్ చైర్ పర్సన్ పుతబోయిన కరుణ కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక పిఎసిఎస్ కార్యాలయం వద్ద కోడూరు గ్రామ పంచాయతీ పరిధిలో మూడు రైతు సేవా కేంద్రాలు, రామకృష్ణాపురం రైతు సేవ కేంద్రం సిబ్బంది తో పాటు రైతులతో సమావేశం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లో రైతులకు నగదు చెల్లిస్తామన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులంతా కూడా సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ సభ్యులు పూతబోయిన శ్రీనివాసరావు, మల్లా వెంకటేశ్వరరావు, పిఎసిఎస్ సీఈవో అర్జా నగరాయులు తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి : డిఎంహెచ్ఓ

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : జిల్లా వ్యాప్తంగా మధుమేహ, క్యాన్సర్ నిర్ధారణ శిబిరాలను నిర్వహిస్తున్నామని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పి. యుగంధర్ తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరంలో అధికారులు, సిబ్బందికి పలు పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ యుగంధర్ మాట్లాడుతూ ఎన్సిడి 4.0 కార్యక్రమంలో భాగంగా 45 ఏళ్ల పైబడిన ప్రతిఒక్కరికీ బీపీ, మధుమేహం, క్యాన్సర్ తదితర వ్యాధుల నిర్ధారణ పరీక్షలు క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలో క్యాన్సర్ స్క్రీనింగ్ బస్సు ద్వారా అల్ట్రాసౌండ్, ఎక్స్‌రే, రక్తపరీక్షలు వంటి సేవలను పూర్తిగా ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే 26 పల్లెల్లో 1,670 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు వివరించారు. వీరిలో 170 మందికి ఎక్స్‌రే, 651 మందికి అల్ట్రాసౌండ్ స్కానింగ్, 37 మందికి మామోగ్రఫీ పరీక్షలు చేసినట్లు చెప్పారు. వ్యాధులను ముందుగానే గుర్తించడం ద్వారా మెరుగైన చికిత్స అందించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని పేర్కొన్నారు. జిల్లా ఎన్సిడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ హిమబిందు, డిఎంహెచ్ఓ సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

డ్రైనేజీ పనుల పరిశీలన

ప్రజాశక్తి-చల్లపల్లి : జిల్లా పరిషత్ నిధులు నాలుగు లక్షల రూపాయలతో చల్లపల్లి మండలం మేకవారిపాలెం గ్రామంలో డ్రైనేజీ నిర్మాణపు పనులను చల్లపల్లి జడ్పిటిసి సభ్యురాలు రాజులపాటి కళ్యాణి శుక్రవారం పరిశీలించారు. గ్రామంలో తొలి డ్రైనేజీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన జడ్పిటిసి కళ్యాణి, జెడ్పీ చైర్మన్ హారిక కు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తోట శ్రీనివాసరావు, ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర అధ్యక్షుడు రాజులపాటి శివ ప్రసాద్, వార్డు సభ్యురాలు రాజులపాటి రామలక్ష్మి, ఆరేపల్లి వెంకటేశ్వరరావు, రాజులపాటి మల్లేశ్వరి, మురాళ్ళ ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

న్యాయం చేయాలని రిలే నిరాహార దీక్షలు

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : మచిలీపట్నం మండలంలోని సుల్తానగరం గ్రామంలో బందరు తాలూకా పోలీసులపై ఆరోపణ చేస్తూ మురాల దేవి మాజీ ఎంపీటీసీ, మురాల ప్రసాద్ కుటుంబం శుక్రవారం రిలే నిరాహార దీక్ష చేశారు. స్థానిక సుల్తానగరం ఆంజనేయ స్వామి గుడి వద్ద నిరసన వ్యక్తం చేస్తూ అక్టోబర్ 2 న సాయంత్రం తమ ఇంటిపై కొందరు దాడి చేశారని దాడి చేసిన ముద్దాయి లను వెంటనే అరెస్టు చేయాలని కోరుతూ నిరాహార దీక్ష చేపట్టారు.

ప్రజాదర్బార్‌లో అర్జీలు స్వీకరణ

ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం) : గన్నవరం మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం నియోజ కవర్గ స్థాయిలో జరిగిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి 145 వినతి పత్రాలు వచ్చినట్లు శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. ప్రజా దర్బార్ ప్రత్యేక అధికారి షాహిద్ బాబు మాట్లాడుతూ వచ్చిన 145 అర్జీలను పరిశీలించి త్వరిత గతిన పరిష్కారం చూపుతామని అన్నారు. ఏఎంసీ చైర్మన్ గూడపల్లి నరసింహారావు, గన్నవరం, బాపులపాడు, ఉంగుటూరు మండలాల టిడిపి అధ్యక్షులు గూడపాటి తులసి మోహన్, దయ్యాల రాజేశ్వరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కంకిపాడు :** పెనమలూరు నియోజకవర్గ కార్యాలయంలో శుక్రవారం ప్రజల నుంచి ఎంఎల్ఏ బోడే ప్రసాద్ అర్జీలు స్వీకరించారు. ప్రతి శుక్రవారం నియోజక వర్గ ప్రజల సమస్యలపై వినతులు స్వీకరిస్తున్నట్లు దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

విద్యుత్ విజిలెన్స్ అధికారుల తనిఖీలు

ప్రజాశక్తి-కోడూరు : కోడూరు మండలంలో పలు గ్రామాల్లో విద్యుత్ విజిలెన్స్ అధికారులు తనిఖీలు శుక్రవారం నిర్వహించారు. ఈ తనిఖీలలో అనుమతికి మించి అదనపు లోడ్ వాడుతున్న 315 సర్వీసులను గుర్తించి రూ: 8.36 లక్షల ఫైన్ విధించినట్లు, విజిలెన్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సిహెచ్ వాసు, ఉయ్యూరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బివి సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యుత్ చౌర్యం నేరమని అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోడూరు విద్యుత్ శాఖ అధికారి గోపి, 29 విద్యుత్ శాఖ బందాలు పాల్గొన్నారు.


గృహ నిర్మాణాలకు దరఖాస్తు చేసుకోవాలి : ఎంపిడిఓ

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : కొత్తగా గృహ నిర్మాణాలు చేపట్టాలనుకునేవారు హౌసింగ్ స్కీమ్‌కు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో రవికాంత్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ పి ఎం ఎ వై గ్రామీణ స్కీమ్ ద్వారా 2025–26 ఆర్థిక సంవత్సరానికిగాను సొంత స్థలం కలిగి వుండి తెల్ల రేషన్ కార్డు కలిగిన వారు దీనికి అర్హులన్నారు. సంబంధిత డాక్యుమెంట్లను స్థానిక సచివాలయంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ లేక పంచాయతీ కార్యదర్శిని లేక హౌసింగ్ ఏఈ (9290922811) సంప్రదించి దరఖాస్తులను నమోదు చేసుకోవాలని రవికాంత్ తెలిపారు.

సహకార వారోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి- కల్కరేట్ (కృష్ణా) : 72వ అఖిల భారత సహకార వారోత్సవాలు జిల్లా కేంద్రమైన మచిలీపట్నంలో శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ వారోత్సవాలు వారం రోజుల పాటు జరగనున్నాయి. ఈ వారం రోజులపాటు ప్రతి రోజు ఒక అంశం పై చర్చించే విధంగా ఇప్పటికే కార్యాచరణ సహకార శాఖ అధికారులు రూపొందించి చారు. జిల్లా సహకార శాఖాధికారి కార్యాలయంలో జరిగిన వారోత్సవాలలో జిల్లా సహచర అధికారి కె. చంద్ర శేఖరరెడ్డి సహకార పతాకాన్ని ఆవిష్కరించారు. అలాగే కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంకు ప్రధాన కార్యాలయంలో బ్యాంక్ ముఖ్య కార్యనిర్వహణాధికారి ఎ.శ్యామ్ మనోహర్ సహకార పతాకాన్ని ఆవిష్కరించారు. జిల్లా సహకార అధికారి కె.చంద్రశేఖర రెడ్డి ,విభాగ సహకార అధికారి వి.విఫణి కుమార్, బ్యాంకు జనరల్ మేనేజర్ బి. యల్. చంద్రశేఖర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్ విద్యాధికారి కె. భోజ రంగరాజ పాల్గొన్నారు. మచిలిపట్నం విభాగ సహకార అధికారి కార్యాలయంలో జరిగిన వారోత్స వాలలో మచిలీపట్నం విభాగ సహకార అధికారి వి.వి.ఫణి కుమార్ సహకార పతాకాన్ని ఆవిష్కరించారు. **ప్రజాశక్తి-మోపిదేవి :** మోపిదేవి మండలం పరిధిలోని మెరకనపల్లి గ్రామంలో ప్రాథమికసహకార సంఘ ఆవరణలో జాతీయ సహకార వారోత్సవాలను ప్రారంభించారు. చైర్మన్ సుబ్బారావు సహకార పతాకాన్ని ఆవిష్కరించి, రైతులకు శుభాకాంక్షలు తెలిపారు. సొసైటీ పర్సన్లు, అంబటి లక్ష్మి, కర్రా వెంకటేశ్వరావు, టిడిపి, జనసేన గ్రామ పార్టీ అధ్యక్షులు యర్రంశెట్టి సునీల్, మెరకనపల్లి సుబ్బారావు(బుల్లి), జనసేన మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఆకుల పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు.అలాగే కొక్కిలిగడ్డ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సహకార సంఘం జెండాను చైర్మన్ కోనేరు నాగేశ్వరావు ఎగురవేశారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** అవనగడ్డలోని పిఏసిఎస్‌లో సహకార వారోత్సవాలను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సాకార జెండాను పిఏసిఎస్ చైర్మన్ మాదివాడ రత్నారావు ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొల్లూరి. వెంకటేశ్వరరావు, డైరెక్టర్లు భోగాది. చంద్రశేఖర్, కమ్మిలి. మారి బాబు, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు యాసం. చిట్టిబాబు, డిసి వైస్ చైర్మన్ బచ్చు. రఘునాథ్, టిడిపి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ పాల్గొన్నారు.





బందరులో సహకార పతాకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

సహకార వారోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి- విజయవాడ సిటీ : కృష్ణా మిల్క్ యూనియన్ విజయవాడ ఫ్యాక్టరీ ఆవరణలో సహకార జెండాను ఆవిష్కరించి సహకార వారోత్సవాలు ప్రారంభించారు. ఈ 14 నుంచి 20వ తేదీ వరకు వారం రోజులపాటు సహకార ఉత్సవాలు జరగనున్నాయి. ఈ సందర్భంగా సహకార భారతి రాష్ట్ర అధ్యక్షులు యడ్లపాటి రఘునాథ్ బాబు మాట్లాడుతూ.. నిజమైన సహకార భావాలతో నడిచే సంస్థలో సహకార వారోత్సవాలను ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉంది అని తెలిపారు. సహకార రంగంలో సంస్థలు ఎలా అభివృద్ధి చెందుతాయో, సభ్యులు ఎలా లాభపడతారో, రైతుల ఆర్థిక స్థితి ఎలా మెరుగుపడుతుందో నిరూపించిన సహకార సంస్థ కృష్ణా మిల్క్ యూనియన్ అని కొనియాడారు. కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ ఆంజనేయులు మాట్లాడుతూ సమిష్టి కృషి, పారదర్శకత, పరస్పర నమ్మకం వంటి విలువలతోనే సహకార వ్యవస్థ బలపడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కృష్ణా మిల్క్ యూనియన్ మేనేజింగ్ డైరెక్టర్ కొల్లి ఈశ్వర బాబు, అఖిల భారత్ సహ సంపర్క్ ప్రముఖ్ అద్దూరి శ్రీనివాస రావు, సహకార భారతి రాష్ట్ర ఉపాధ్యక్షులు సగ్గుర్తి శ్రీనివాసరావు, సహకార భారతి ఎగ్జిక్యూటివ్ సభ్యులు జి.వెంకట్, ప్రభాత సహకార భారతి నరసయ్య కృష్ణా మిల్క్ యూనియన్ సిబ్బంది పాల్గొన్నారు.



విధులు బహిష్కరించి న్యాయవాదుల నిరసన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: ఢిల్లీ ఎర్రకోట సమీపంలో ఉగ్రదాడిని, తిరుపతి బార్ అసోసియేషన్ న్యాయవాది రాజ శేఖర్‌పై హత్యా యత్నంను నిరసిస్తూ శుక్రవారం జగ్గయ్యపేట బార్ అసోసి యేషన్ ప్రెసిడెంట్ అన్నెపాగ సుందరరావు ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ ఉగ్రవాదాన్ని ఉక్కు పాదంతో అణచి వేయాలని, న్యాయవాదుల రక్షణ చట్టం తక్షణమే అమలుకు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు రాయపూడి శ్రీనివాసరావు, ఎం గోపినాథ్, బూడిద నరసింహరావు, ఎం ఆంజనేయులు, కె శ్రీనివాసరావు, పాల్గొన్నారు.



'భవిత్ స్పెషల్ నీడ్ సెంటర్'లో చిల్డ్రన్స్ డే

ప్రజాశక్తి- విజయవాడ సిటీ : భవానిపురం విద్యాధరపురంలో భవిత్ స్పెషల్ నీడ్ చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్‌లో బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు... వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు మాట్లాడుతూ భవిత్ సెంటర్ యాజమాన్యం ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థిని, విద్యార్థులకు అందిస్తున్న సేవలు తెలుసుకొని అభినందించారు. అనంతరం భవిత స్పెషల్ నీడ్ చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్ ప్రిన్సిపాల్ జె సునీత మాట్లాడుతూ స్పీచ్, ఫిజియో, ఆక్యుపేషన్ థెరపీ వంటి సేవలతో పాటు పిల్లలు వారి దయనందిక కార్యక్రమాలు చేసుకునే విధంగా భవిత్ స్పెషల్ నీడ్ సెంటర్లో శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. సెంటర్ సేవల కోసం 9985951397 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు. అనంతరం ఫ్యాన్సీ డ్రెస్‌లలో వచ్చిన ప్రత్యేక అవసరాలు విద్యార్థిని, విద్యార్థులకు ప్రిన్సిపాల్ జె.సునీత, చలసాని ఆంజనేయులు బహుమతులు అందజేశారు.



విద్యుత్ చౌర్యం నేరం

ప్రజాశక్తి - తిరువూరు : విద్యుత్‌ను అక్రమంగా వినియోగిస్తే కఠిన చర్య లు తీసుకుంటామని, విద్యుత్ చౌర్యం నేరమని నూజివీడు డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్(డిఇ ఇ) ఎ.సత్యనారాయణ పేర్కొన్నారు. తిరువూరు రూరల్ సెక్షన్ పరిధిలో విద్యుత్ చౌర్యం అరిక ట్టేందుకు ప్రత్యేక డ్రైవ్ ను శుక్రవారం నిర్వహించి నట్లు ఏడిఈ పి.రామకృష్ణ తెలిపారు. గృహ విద్యుత్ వినియోగ దారులు వాలంటరీ అడిషన ల్ లోడ్ స్కీమ్ 50 శాతం డిస్కౌంట్ ను వినియో గించుకోవచ్చన్నారు. అలాగే సర్వీసులను అను మతించిన కేటగిరీ కాకుండా ఇతర కేటగిరి కింద వాడితే కేసులు, జరిమాన తప్పవని హెచ్చరించారు. ఈదాడుల్లో విజిలెన్స్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పి.నాగేశ్వరావు, పాల్గొ న్నారు.

చిన్నారుల చదువు ఆటపాటలతో సాగాలి

- కార్పొరేటర్ బి.సత్యబాబు

ప్రజాశక్తి- విజయవాడ సిటీ : బాల బాలికల జీవితం మధుర స్మృతిలుగా సాగాలని సిపిఎం కార్పొరేటర్ బోయి సత్యబాబు పేర్కొన్నారు. శుక్రవారం 50 డివిజన్‌లోని కస్తూరి సీతారామయ్య ప్రాథమిక పాఠశాలలో 9 లక్షల రూపాయల కార్పొరేషన్ నిధులతో ఏర్పాటు చేసిన ఆటపరికరాలను సత్యబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అని గుర్తు చేశారు. బాలబాలికలు అందరికీ పౌష్టికాహారం అందజేయడంతో పాటు శారీరిక,మానసిక దఢత్వానికి చదువుతో పాటుగా క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించేలా విద్యావ్యవస్థ ఉండాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. చిన్నారులకు ఉపయుక్తంగా ఉండే విధంగా ఆట పరికరాలు ఏర్పాటు చేయడంలో కృషి చేసిన కార్పొరేషన్ డిఈ,ఏఈ లను బోయ సత్య బాబు అభినందించారు . కార్యక్రమంలో కస్తూరి సీతారామయ్య ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.



మెరుగైన వైద్యం అందించాలి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: కొండపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్‌వి‌ఆర్ హస్పిటల్‌ను శుక్రవారం టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టి బాబు, మాల మహానాడు పంతగాని రమేష్, కొండపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాసరావు, మైలవరం ఎస్ ఎస్ ఎల్ అధ్యక్షుడు కొత్తపల్లి ప్రకాష్, హస్పటల్ నిర్వాహకులు డాక్టర్ వెంకటేశ్వర్రావు, డాక్టర్ జితేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

ఒయాసిస్ ఆయుష్మాన్ స్కాలర్‌షిప్‌లు పంపిణీ

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ :ఫర్టిలిటీ కేర్ అందించే అగ్రగామి సంస్థలలో ఒకటైన ఒయాసిస్ ఫెర్టిలిటీ, 16 సంవత్సరాల విశ్వసనీయతతో.. అధునాతన సంతానోత్పత్తి చికిత్సల ద్వారా జన్మించిన 11 మంది ప్రతిభావంతులైన పిల్లలకు ఒయాసిస్ ఆయుష్మాన్ స్కాలర్‌షిప్‌లను అందించి వార్షికోత్సవాన్ని జరుపుకుంది. ఈ సందర్భంగా ఒబ్స్టెట్రిక్స్ అండ్ గైనకాలజీ సొసైటీ అధ్యక్షురాలు డాక్టర్ ఎల్.జయంతి రెడ్డి మాట్లాడుతూ.. వంధ్యత్వం అనేది రోజురోజుకూ పెరుగుతున్న ఆరోగ్య సమస్యని అన్నారు. బలమైన వైద్య ప్రమాణాలను సమర్థించే నైతికత గల, రోగి-కేంద్రీకత సంరక్షణను అందించే ఒయాసిస్ ఫెర్టిలిటీ వంటి సంస్థలు ఉండటం వారికి నిజంగా భరోసా ఇస్తుందని తెలిపారు. సంస్థ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా ఐవిఎఫ్, ఇతర అధునాతన సంతాన సాఫల్యత చికిత్సల ద్వారా జన్మించిన పిల్లల ప్రతిభను గౌరవిస్తూ వారికి ఒయాసిస్ ఆయుష్మాన్ స్కాలర్‌షిప్‌లను ప్రదానం చేశారన్నారు. కార్యక్రమంలో ఒయాసిస్ ఫెర్టిలిటీ కో ఫౌండర్ మెడికల్ డైరెక్టర్ దుర్గా జి.రావు, ఒయాసిస్ ఫెర్టిలిటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పుష్పరాజ్ షెనాయ్ పాల్గొన్నారు.



సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటం

ఏపి ఎన్‌జిఒ నగర అధ్యక్షులు సివిఆర్ ప్రసాద్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో రాజీలేని పోరాటం చేస్తామని ఎపి ఎన్‌జిఒ నగర అధ్యక్షులు సివిఆర్ ప్రసాద్ తెలిపారు. శుక్రవారం బందర్ రోడ్డులోని రహదారులు, భవనాల శాఖ కార్యాలయంలో నగర శాఖ ఆధ్వర్యంలో ఉద్యోగుల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆర్ అండ్ బీ శాఖలో గజిటెడ్, ఉన్నత అధికారులైన సూపరింటెండెంట్ ఇంజనీర్ జి.వి.భాస్కరరావు, ఈఈ ఎన్.కృష్ణనాయక్, డీఈలు ఎం.శ్రీనివాసరావు, ఎం.సత్యనారాయణరావు, చాముండేశ్వరితో పాటు ఉద్యోగులు టీవీ రాజ్‌కుమార్, ఎం.శ్రీనివాసరావు, డీవీ రమణ తదితరులకు సభ్యత్వ నమోదు పత్రాలను అందజేశారు. అనంతరం సివిఆర్ ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో రాజీలేని పోరాటానికి ఎన్జీవో అసోసియేషన్ ఎప్పుడూ ముందుంటుందని తెలిపారు. నగర కార్యదర్శి ఎస్ కె. నజీరుద్దీన్ మాట్లాడుతూ ఏపీ ఎన్జీవో సంఘాన్ని మరింత బలోపేతం చేయడంలో ఉద్యోగులు భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో ఏపీ ఎన్‌జీవో అసోసియేషన్ జిల్లా సహాధ్యక్షులు వేమూరి ప్రసాద్, కోశాధికారి బి.సతీష్ కుమార్, కార్యవర్గ సభ్యులు కె.శివలీల, కె.శివశంకర్, ఉద్యోగులు పాల్గొన్నారు.





పిఎన్‌బి రుణ మేళాకు స్పందన

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : పంజాబ్ నేషనల్ బ్యాంక్, సర్కిల్ ఆఫీస్ విజయవాడ ఆధ్వర్యంలో పోరంకిలోని ద్వారక రెసిడెన్సీలో శుక్రవారం నిర్వహించిన 'రిటైల్ రుణ మేళా" కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా నూతన గృహ, వాహన, వ్యక్తిగత, విద్య, ఆస్తి తనఖా రుణాలతో పాటు వినియోగదారులకు వర్తించే ప్రత్యేక వడ్డీ రేట్లు, ప్రాసెసింగ్ చార్జీల ప్రయోజనాలను బ్యాంక్ అధికారులు వివరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా క్రెడాయ్ విజయవాడ సెక్రటరీ రఘురామ్, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్, ప్రముఖ బిల్డర్ టి.వంశీకృష్ణ, పంజాబ్ నేషనల్ బ్యాంకు డిప్యూటీ జనరల్ మేనేజర్ బి.నరేష్, విజయవాడ సర్కిల్ హెడ్ పంకజ్ కుమార్ హాజరయ్యారు.

అల్ట్రావైలెట్ స్పేస్ స్టేషన్ ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : విజయవాడ నగరంలో ప్రముఖ ఎలక్ట్రానిక్ బైక్‌ల బ్రాండ్ అల్ట్రావైలెట్(యూవీ) స్పేస్ స్టేషన్‌ను ప్రారంభించింది. ప్రోగ్రెసివ్ వీల్స్ భాగస్వామ్యంతో ఏర్పాటు చేసిన ఈ నూతన అత్యాధునిక షోరూమ్‌ను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అల్ట్రావైలెట్ సీఈవో, సహక వ్యవస్థాపకుడు నారాయణ్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ స్మార్ట్ సిటీగా ఎంపికైన విజయవాడ నగరంలో తమ నూతన యూవీ స్పేస్ స్టేషన్ ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. విజయవాడ, పరిసర ప్రాంతాల ప్రజలకు అత్యాధునిక కాలుష్య రహిత ఎలక్ట్రిక్ వాహనాలను అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు. విజయవాడలోని నూతన షోరూమ్‌లో ఎక్స్-47 క్రాస్ ఓవర్, ఎఫ్-77 సూపర్ స్ట్రీట్, ఎఫ్-77ఎంఎసీహెచ్2 వాహనాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. ఆసక్తిగల కస్టమర్లు తమ షోరూమ్‌ను సందర్శించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అల్ట్రావైలెట్ బిజినెస్ అండ్ సేల్స్ విభాగం సీనియర్ వైస్ ప్రెసిడెంట్ గజానన్ ఉమరేకర్, ప్రోగ్రెసివ్ వీల్స్ సంస్థ నిర్వాహకులు దినేష్‌కుమార్ గురిపూటి, అడుసుమిల్లి ధీరజ్ నాగ్ పాల్గొన్నారు.



హంగర్-ఫ్రీ వరల్డ్ విస్తరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అతిపెద్ద ఆభరణాల రిటైలర్, కార్పొరేట్ సామాజిక బాధ్యతలో అగ్రగామి సంస్థలలో ఒకటైన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ప్రతిష్టాత్మక ' హంగర్ ఫ్రీ వరల్డ్' కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు సంస్థ చైర్మన్ పి.అహ్మద్ తెలిపారు. నగరంలోని మలబార్ షో రూమ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. "హంగర్ ఫ్రీ వరల్డ్ అనేది మలబార్ గ్రూప్ చేపట్టిన అత్యంత అర్థవంతమైన ఈఎస్జి కార్యక్రమాలలో ఒకటి అని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా సానుకూలంగా ప్రభావితమైన లక్షలాది జీవితాలు స్థిరమైన, సమ్మిళిత వృద్ధి అనే తమ లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తాయన్నారు.

అగ్రశ్రేణి క్రియేటర్లతో శామ్‌సంగ్ టివి ప్లస్ ఒప్పందం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అగ్రగామి ఉచిత ప్రకటన ఆధారిత స్ట్రీమింగ్ టెలివిజన్ సేవ శామ్‌సంగ్ టీవీ ప్లస్, ఇప్పుడు అగ్ర సృష్టికర్తలతో భాగస్వామ్యం కుదుర్చుకుని సేవలను అందించనుందని సంస్థ హెడ్ ఎల్.రాజు తెలిపారు. నగరంలోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. ఈ ప్రత్యేక ఫాస్ట్ ఛానెల్‌లను నేరుగా ఇంటిలోని పెద్ద తెరపై తీసుకువస్తోందన్నారు. భారతదేశంలో ప్రారంభించిన ఆరు ప్రత్యేకంగా ఎంపిక చేసిన ఛానెల్‌లలో, మార్క్ రాబర్ మొట్టమొదటి ఉచిత ప్రకటన ఆధారిత స్ట్రీమింగ్ టీవీ ఛానెల్ ప్రపంచ ప్రీమియర్ కూడా ఉందని తెలిపారు. ప్రస్తుతం శామ్‌సంగ్ టీవీప్లస్ 160కి పైగా ఛానెళ్లను అందిస్తూ.. దేశవ్యాప్తంగా 14 మిలియన్లకుపైగా శామ్‌సంగ్ స్మార్ట్ టీవీలలో అందుబాటులో ఉందన్నారు.

రక్షిత నీరందించాలని సిపిఎం సంతకాల సేకరణ

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: సురక్షిత మంచినీరు ద్వారా ప్రజా ఆరోగ్యం కాపాడాలని కోరుతూ శుక్రవారం కొండపల్లి బ్యాంక్ సెంటర్లో సిపిఎం కొండపల్లి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఫ్లెక్సీ బ్యానర్‌పై సంతకం చేసి మాజీ సర్పంచ్ కొల్లి వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్‌సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ విటిపియస్ బూడిద నీరు పంపు హౌస్‌లో కలవటం వల్ల ప్రజల ప్రాణాలకు తీవ్ర నష్టం జరుగుతుందని, బూడిద నీరు పంపు హౌస్‌లో కలవకుండా నివారణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మైలవరం ఎమ్మెల్యే వసంత ప్రత్యేక దృష్టి సారించి బూడిద నీరు కలవకుండా నివారణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి సిపిఎం పట్టణ కార్యదర్శి యం మహేష్, కమిటీ సభ్యులు ఎ విఠల్ రావు, ఎస్ కె బాషా, ఇర్లా కొండలరావు, బి వెంకటేశ్వరరావు, ఎల్ పార్వతి, కె బేబీ సరోజిని, వై వెంకటేశ్వరరావు, శ్రీధర్, పెయింటర్ శ్రీను పాల్గొన్నారు.





తుఫాను బాధితులకు సహాయం అందిస్తున్న మచిలీపట్నం ఎల్ఐసి ఉద్యోగుల సంఘం

తుఫాను బాధితులకు నిత్యావసరాలు అందజేత

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : మచిలీపట్నం మండలంలోని మేకావానిపాలెం, నవీన్ మిట్టల్ కాలనీ లో ఇటీవల సంభవించిన మోంథా తుఫాను కారణంగా, దెబ్బతిన్న నిరుపేద కుటుంబాలకు శుక్రవారం ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్, మచిలీపట్నం డివిజన్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు, గృహోపయోగ వస్తువులు, బియ్యం, దుప్పట్లు, టవల్స్, అంద జేశారు. కార్యక్రమంలో ఎల్ఐసి మచిలీపట్నం డివిజన్ సీనియర్ డివిజనల్ మేనేజర్ డాక్టర్ జి.సుధాకర్ బాబు అతిథిగా పాల్గొని మాట్లాడుతూ సామాజిక బాధ్యతగా ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి, జి.కిషోర్ కుమార్ ప్రసంగిస్తూ సామాజిక బాధ్యత గల ఉద్యోగ సంఘంగా ఆపద లో వున్న ప్రజలను ఆదుకోవటం భాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్, యూనియన్ నాయకులు, డి వాసు,వై స్వామినాథ్, ఎ మల్లి కార్జున ప్రసాద్, అర్బన్ బ్యాంకు డైరెక్టర్ వేము కోటేశ్వరరావు పాల్గొన్నారు.



బాలుడికి మైత్రి ఫౌండేషన్ సాయం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : మచిలీ పట్నం మండలం పోలాటితిప్ప గ్రామానికి చెందిన మోకా సురేష్ కుమారుడు చిరంజీవి మోకా హర్ష గత ఎనిమిదేళ్లుగా తలసెమియా అనే రక్త సంబంధిత వ్యాధితో బాధపడుతూ చెన్నై ఎం.జి.ఎం క్యాన్సర్ ఇన్స్టిట్యూట్‌లో చికిత్స పొందుతున్నాడు. ఈ చిన్నారికి బోన్ మారో ట్రాన్స్‌ప్లాంటేషన్ తప్ప శాశ్వత పరిష్కారం లేదని డాక్టర్లు తెలిపారు. మచిలీపట్నం మైత్రి ఫౌండేషన్ తరపున బాలుడి తండ్రికి మోకా సురేష్‌కి పదివేల ఆర్థిక సాయం శుక్రవారం పౌండేషన్ ప్రతినిధులు శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు ఏ.ఆర్.కే. వరప్రసాద్, ఫుడ్ కమిటీ చైర్మన్ అనిల్, సభ్యులు సుధీంద్రకుమార్, వెంకటరమణ, ఉమామహేశ్వర్ రెడ్డి, మోకా రవి పాల్గొన్నారు.

పెందుర్రులో తాగునీటి సమస్య పరిష్కరించాలని నిరసన

ప్రజాశక్తి-బంటుమిల్లి : బంటుమిల్లి మండలం పెందుర్రు గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కరించాలని కోరుతూ గ్రామ సచివాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో రైతులు, స్థానికులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వై. నరసింహరావు మాట్లాడుతూ నాలుగున్నర వేల జనాభా కలిగిన పెందుర్రు గ్రామంలో ప్రజలు తాగునీరు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జల్ జీవన్ మిషన్ స్కీం కింద రూ.45 లక్షలు ఖర్చుపెట్టి వాటర్ ఫిల్టర్‌కు వివిధ మరమ్మతులు చేసినప్పటికీ గ్రామంలో తాగునీరు కొనుగోలు చేసి తాగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పనులు పూర్తయినా ఎందుకు నీరు అందించట్లేదని అడుగుతుంటే ఓపెనింగ్ డేట్ కోసం ఎదురుచూస్తున్నామని ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు చెప్పడం విడ్డూరంగా ఉంద న్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెందూరులో ప్రజలకు తాగునీరు అందించాలని కోరారు. అనంతరం విఆర్వో సుదర్శన్‌కి, ఎం.స్వప్నకి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి మాజేటి శ్రీనివాసరావు, లంక దాసుల అజయ్ ఘోష్, గౌరిశెట్టి నాగేశ్వరరావు, చిటికెనేని బలరాముడు, పత్తి వెంకట సుబ్బారావు, నారాయణ, శేషు, రాముడు పాల్గొన్నారు.



వినతిపత్రం అందిస్తున్న దృశ్యం



కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ మంజూరు చేయాలి

ప్రజాశక్తి-ఘంటసాల : తీవ్ర కష్టాల్లో ఉన్న కౌలు రైతులకు ప్రభుత్వం అన్నదాత సుఖీభవ రూ.20 వేలను వెంటనే విడుదల చేయాలని ఏపీ కౌలురైతు సంఘం కృష్ణాజిల్లా కార్యదర్శి పంచకర్ల రంగారావు డిమాండ్ చేశారు. ఘంటసాల గోటకం కమ్యూనిటీ హాలు నందు ఘంటసాల మండల ఏపీ కౌలు రైతు సంఘం 3వ మహాసభ, నూతన కమిటీ ఎన్నిక కౌలురైతు సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు వాకా రామచంద్రరావు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు.

నూతన మండల కమిటీ ఎన్నిక : ఏపీ కౌలు రైతు సంఘం మండల నూతన కమిటీ ఎన్నిక నిర్వహించారు. మండల అధ్యక్షులుగా బుర్రే రాజారావు, ఉపాధ్యక్షులుగా పడమట నాగార్జున, దాసరి రమేష్, కార్యదర్శిగా మేడంకి వెంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శులుగా బలే జనార్ధనరావు, బలే రాజేష్, సభ్యులుగా పామర్తి స్వాములు, గోవాడ సురేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మహాసభలో కౌలురైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు వాకా రామచంద్రరావు, సీఐటీయూ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మోహమ్మద్ కరీముల్లా, నేతలు బలే రమేష్, గొరుముచ్చు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-బంటుమిల్లి : బంటిమిల్లి స్థానిక సెయింట్ జాన్స్ హైస్కూల్‌లో స్నేహ స్కూల్ ఫర్ బ్లైండ్ వారి ఆధ్వర్యంలో సంగీత కచేరి శుక్రవారం నిర్వహించారు. స్నేహ స్కూల్ ఫర్ ద బ్లైండ్ సంస్థకు ఆర్థిక సహాయం చేయు నిమిత్తం విద్యార్థినీ విద్యార్థులు పాకెట్ మనీ తో పాటుగా మరికొన్ని విరాళాలు సేకరించారు. సేకరించిన మొత్తం రూ.1,20,000 లను చిల్డ్రన్స్ డే ని పురస్కరించుకొని సెయింట్ జాన్స్ అధినేతలు సాబుజాన్, ఝాన్సీలు ఆ సంస్థకు అందించారు. స్నేహ స్కూల్ ఫర్ ద బ్లైండ్ ప్రోగ్రాం ఎగ్జిక్యూటివ్ ఎన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





ప్రమాణం చేస్తున్న పాలకమండలి సభ్యులు

నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తిలి-మచిలీపట్నం అర్బన్ : ధర్మ పరిరక్షణకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు పేర్కొన్నారు. స్థానిక కొజ్జిలిపేటలో ఉన్న శ్రీ నాగేశ్వరస్వామి ఆలయ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి కొనకళ్ళ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఆలయ చైర్మెన్ లంకిశెట్టి నీరజ మిగిలిన 9మంది ధర్మకర్తలను కొల్లు ఫౌండేషన్ అధినేత కొల్లు నీలిమ సత్కరించి వారిని అభినందించారు. జిల్లా గ్రంథాలయ సంస్థమాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, సీనియర్ న్యాయవాది లంకశెట్టి బాలాజీ, కొనకళ్ళ బుల్లయ్య, లోగిశెట్టి వెంకటస్వామి, బచ్చుల అనిల్ .పల్లపాటి సుబ్రహ్మణ్యం పుప్పాల ప్రసాద్, మ రకాని పరబ్రహ్మం పాల్గొన్నారు.

ఎపిఎన్‌జివోస్ దివి యూనిట్ ఎన్నికలు ఏకగ్రీవం

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఏపీ ఎన్జీవోస్ దివి యూనిట్ ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. దివి యూనిట్ అధ్యక్షులుగా బి. రాజేంద్ర కుమార్, కార్యదర్శిగా ఎస్. సురేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం అవనిగడ్డ ఏపీ ఎన్జీవోస్ హోమ్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారిగా కె .రమేష్, సహాయ ఎన్నికల అధికారిగా సుధాకర్, పరిశీలకులుగా ఫరీద్ భాష ఎన్నిక నిర్వహించారు. అధ్యక్ష కార్యద ర్శులతో పాటు సహ అధ్యక్షులుగా పంచాయతీరాజ్ విభాగానికి చెందిన వై. రమాకుమారి, ఉపాధ్యక్షులు1 మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్ కి చెందిన ఏ. టి. మస్తాన్ రావు, ఉపాధ్యక్షులు-2 గా రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ డిపార్ట్మెంట్ కు చెందిన మోటుపల్లి. మోహన్ రావు, ఉపాధ్యక్షులు3 గా పశుసంవర్ధక శాఖకు చెందిన దాసరి. అనిల్ బాబు, జాయింట్ సెక్రెటరీ -1 గా వైద్య విధాన పరిషత్తు కు చెందిన ఆర్. బాల, జాయింట్ సెక్రెటరీ ౹2 గా బీసీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ కు చెందిన టి. నాగమణి, జాయింట్ సెక్రెటరీ ౹3 గా మండల పరిషత్ కు చెందిన వి. ఇంద్రాణి, జాయింట్ సెక్రెటరీ ఉమెన్-డి. పద్మ, ట్రెజరర్ గా మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్ కు చెందిన ఎస్ .వెంకటేశ్వరరావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కష్ణాజిల్లా యూనియన్ అధ్యక్షులు ఏ. శ్రీనివాసరావు, కార్యదర్శి ఏ. వెంకటేశ్వరరావు, ఏపీ ఎన్జీవోస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉల్లి. కష్ణ పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు మాట్లా డుతూ అవనిగడ్డ తాలూకా ఎన్జీవో హోం భవన నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు. అదేవిధంగా పెండింగ్ డిఎలు పిఆర్సిల సాధనకై జిల్లా కార్యవర్గానికి, రాష్ట్ర కార్యవర్గానికి తోడ్పాటు అందిస్తామని తెలిపారు.



సబ్సిడీపై మినుము, పెసల విత్తనాలు

ప్రజాశక్తి-ఉంగుటూరు : రబీ పంట సాగుకు అవసరమైన మినుములు, పెసల విత్తనాలు సబ్సిడీ ధరలపై రైతులకు అందుబాటులో ఉన్నాయనిమండల వ్యవసాయ శాఖ అధికారి జి. రమేష్ శుక్రవారం తెలిపారు. ఉంగుటూరు రైతు సేవ కేంద్రంలో విత్తనాలు అందుబాటులో ఉన్నాయని. రైతులు తమ ఆధార్ కార్డు, భూమి పాస్ బుక్ జిరాక్స్ నకళ్లతో సేవా కేంద్రాన్ని సంప్రదించాలని రమేష్ వివరించారు. మినుములు పూర్తి ధర కేజీ రూ. 138, సబ్సిడీపోనూ రూ. 96.60 మాత్రమేనని, పెసలు పూర్తి ధర కేజీ రూ. 134, సబ్సిడీ పోనూ రూ. 94.50కి ఇస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం మినుములు 20 క్వింటాళ్లు, పెసలు 15 క్వింటాళ్లు అందుబాటులో ఉన్నాయన్నారు.



సర్వేపై అవగాహన కల్పిస్తున్న డిపిఒ అరుణ

స్వామిత్వ సర్వేపై అవగాహన

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : మచిలీపట్నం మండలం గరాలదిబ్బ గ్రామంలో శుక్రవారం స్వామిత్వ సర్వే పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా పంచాయతీ అధికారి జె అరుణ, మచిలీపట్నం ఎంపిడిఓ సిహెచ్. వెంకటేష్, డిప్యూటీ ఎంపిడిఓ,ఎ.బాలకృష్ణరావు ,పంచాయితీ కార్మదర్శి రాంబాబు ,గ్రామ పెద్దలు హాజరైయ్యారు.

సిఐఐ సమ్మిట్‌లో 'విక్కుర్తి'

ప్రజాశక్తి-అవనిగడ్డ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా ఏర్పాటుచేసిన 30వ సిఐఐ పార్ట్నర్ షిప్ సమ్మిట్ లో అవనిగడ్డ కు చెందిన ప్రముఖ పారిశ్రామి కవేత్త, కూటమి నాయకులు విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ పట్నంలో నిర్వహిస్తున్న సమ్మిట్‌కు 70 దేశాల నుంచి నాలుగువేల మంది ప్రముఖ కంపెనీల ప్రతిని ధులు, పెట్టుబడిదారులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి కనబరుస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై ఉన్న నమ్మకంతోనే రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి వివిధ దేశాల నుండి ప్రతినిధులు తరలివస్తున్నట్లు శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన ఇస్రో మాజీ చైర్మన్ ఎస్. సోమనాథన్ ను మర్యాదపూర్వకంగా కలిసినట్లు శ్రీనివాస్ చెప్పారు.



ఇస్రో మాజీ చైర్మన్ సోమనాథ్‌లో విక్కుర్తి

చిన్నారులకు పండ్లు పంపిణీ

ఉంగుటూరు - (బాపులపాడు) : హనుమాన జంక్షన్‌లోని ఆశాజ్యోతి సంస్థలో శుక్రవారం చిల్డ్రన్స్ డే సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు పిల్లలకు పాలు, బిస్కెట్లు, కేక్, అరటి పండ్లు పంపిణీ చేశారు. అనంతరం చైర్మన్ చలసాని ఆంజనేయులు సోదరుడు చలసాని రాజా పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి పిల్లలకు స్వీట్లు పంపిణీ చేశారు. చలసాని పూర్ణ బ్రహ్మయ్య దంపతులు, చలసాని హనుమాన్ చౌదరి, యలమంచిలి మూర్తి , పాలడుగు శ్రీధర్, త్రిపురనేని సత్యన్నారాయణ, హనుమంతు నాగేశ్వరరావు పాల్గొన్నారు.



సిపిఎం మాజీ వార్డు సభ్యులు జేమ్స్‌కు నివాళి



విస్సన్నపేట : విస్సన్నపేట మండలం తాతకుంట్ల గ్రామం మాజీ సిపిఎం వార్డు సభ్యులు కోలేటి జేమ్స్ (78) అనారోగ్యంతో శుక్రవారం గౌరవంపాలెంలోని వారి స్వగృహంలో మృతి చెందారు. పార్టీ నాయకులు ఆయన మృతదేహానికి సిపిఎం జెండా కప్పి నివాళు లర్పించారు. సిపిఎం విస్సన్నపేట మండల కార్యదర్శి విస్సంపల్లి నాగరాజు జేమ్స్ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాతకుంట్ల గ్రామంలో కోలేటి జేమ్స్ సిపిఎం సభ్యులుగా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశారని తెలిపారు. తాతకుంట్ల గ్రామంలో మూడుసార్లు వార్డు సభ్యులుగా సిపిఎం తరపున గెలిచారని, ప్రజల పక్షాన అనేక పోరాటాలు నిర్వహించారని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం విస్సన్నపేట టౌన్ కార్యదర్శి మేకల జ్ఞానరత్నం, గద్దల రామకృష్ణ, గద్దల రాము, లోకేశ్వరరావు, సిఐటియు మండల కన్వీనర్ ఆకుల శ్రీనివాసరావు, సభ్యులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలను వినియోగించుకోవాలి



ప్రజాశక్తి-మైలవరం : గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని మైలవరం సబ్ రిజిస్ట్రర్ నరసింహారావు సూచించారు. మైలవరం శాఖ గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షురాలు కోయసుధ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విలువైన కాలాన్ని క్రమశిక్షణతో గ్రంథాలయాలకు వచ్చి సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అభివృద్ధి కమిటీ గౌరవ అధ్యక్షులు జెడ్.నాగిరెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయులు సురేష్ బాబు, బి దాసు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం ప్రాథమిక సహకార సొసైటీ వారోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమ య్యాయి. ఈ సందర్భంగా పిఎసిఎస్ అధ్యక్షులు ఉయ్యూరు సుబ్బారెడ్డి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ రెడ్డిగూడెం పిఎసిఎస్‌ను అభివృద్ధి పథంలో నడిపించడమే తమ ప్రధాన ధ్యేయమని, రైతుల అభివృద్ధి కోసం పారదర్శకంగా, నిబద్ధతతో పనిచేస్తామని తెలిపారు. సహకార సేవలను ప్రతి రైతుకు చేరేలా మరింత బలోపేతం చేస్తామన్నారు.

వంద మందికి షుగర్ పరీక్షలు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: అంతర్జాతీయ డయాబెటిక్ డేను పురస్కరించుకొని శుక్రవారం క్రాంతి హైస్కూల్‌లో లయన్స్ క్లబ్ ఆఫ్ విజార్కే నగర మహిళ ఆధ్వర్యంలో షుగర్ టెస్టులు నిర్వహించారు. వంద మందికి పరీక్షలు నిర్వహించి వారి షుగర్ లెవల్‌ను బట్టి తగిన సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ ఆఫ్ విజార్కే నగర్ మహిళ ప్రెసిడెంట్ జయగుణ అధ్యక్షత వహించగా డిస్ట్రిక్ట్ క్యాబినెట్ చైర్‌పర్సన్ లయన్ డాక్టర్ గంగా విజయవాణి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. షుగర్ రాకుండా తీసుకోవాల్సిన

17న వేలం పాట

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని వేదాద్రి గ్రామంలోని శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానంలో సంవత్సర కాలానికి.. కొబ్బరి కాయలు, కిరాణా షాపుల నిర్వహణకు ఈ నెల 17న ఉదయం 10 గంటలకు దేవస్థానంలో బహిరంగ వేలంపాట నిర్వహిస్తున్నట్లు దేవస్థానం అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త డాక్టర్ వెలగపూడి లక్ష్మణఇందిరాదత్తు, కార్యనిర్వహణాధికారి కానూరి సురేష్ బాబు, దేవదాయ శాఖ నియమించే పర్యవేక్షకుల సమక్షంలో సీల్డు టెండరు-కం-బహిరంగ వేలం పాట, ఇ-టెండరు జరుపబడునని తెలిపారు. ఆసక్తి గలవారు ధరావత్తు చెల్లించి వేలం పాట/ టెండర్లలో పాల్గొనాలని కోరారు.

మైలవరంలో ఉద్రిక్తత

- యువకుడి మృతికి కారణమైన వ్యక్తిని అరెస్టు చేయాలని ఆందోళన

ప్రజాశక్తి-మైలవరం : యువకుడి మృతికి కారణమైన వారిని అరెస్టు చేయాలని మృతుని బంధువులు శుక్రవారం సాయంత్రం జాతీయ రహదారిపై ఆందోళన చేపట్టారు. దీంతో మైలవరంలో ఉద్రిక్తత నెలకొంది. వివరాల్లోకెళ్తే జి కొండూరు మండలం కె.కంచ్రికకు చెందిన మిక్కిలి సమీర్ (20) శుక్రవారం తన బాబాయ్ పాపారావుతో కలిసి పనుల నిమిత్తం ద్విచక్ర వాహనంపై ఈదర వైపు వెళుతున్నారు. గణపవరం శివారు గణపతి గట్టు వద్ద ద్విచక్ర వాహనాన్ని పశువుల ఎరువు లోడుతో వస్తున్న ట్రాక్టర్ వెనుక నుండి ఢీకొట్టింది. ట్రాక్టర్ టైరు సమీర్‌పై ఎక్కటంతో అక్కడికక్కడే మృతి చెందాడు. గాయపడిన పాపారావును మైలవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతుని బంధువులు జాతీయ రహదారిపై ఆందోళన చేపట్టారు. మైనర్లకు ట్రాక్టర్లు ఇచ్చి మనుషులను చంపుతారా, కేసు నమోదు చేసిన ఎందుకు



అరెస్టు చేయలేదని మతుని బంధువులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మైలవరం సిఐ దాడి చంద్రశేఖర్, ఎస్సై సుధాకర్ తమ సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని ఆందోళన చేస్తున్న వారిని బలవంతంగా పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కొంత సమయం తర్వాత మతుని బంధువులు పోలీస్ స్టేషన్ వద్ద జాతీయ రహదారిపై మరోసారి ఆందోళన చేశారు. ఈ క్రమంలో పోలీసులకు మృతుని కుటుంబ సభ్యులకు మధ్య స్వల్ప వివాదం చోటుచేసుకుంది. ఆందోళన నేపథ్యంలో జాతీయ రహదారిపై ట్రాఫిక్కు అంతరాయం ఏర్పడింది. ప్రమాదానికి కారణమైన వ్యక్తిని అరెస్టు చేస్తామని పోలీసులు హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.



నూతన ఎస్ఐకు అభినందనలు

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనును శుక్రవారం పలువురు టిడిపి నేతలు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండలంలో శాంతి -భద్రతల గురించి చర్చించారు. ఎస్ఐ శ్రీను మాట్లాడుతూ.. నగరంలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా సమర్ధంగా పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు జె.వేణుగోపాల రెడ్డి, జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు కిరణ్ కుమార్ రెడ్డి, బి రాజా, తెలుగు యువత మండల మాజీ అధ్యక్షుడు ఉయ్యూరు వెంకటేశ్వర రెడ్డి (పెద్దబాబు), తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే భవిష్యత్తు

ప్రజాశక్తి - రెడ్డిగూడెం :"పిల్లలందరూ చదవాలి.. చదువే భవిష్యత్తుకు బలమైన ఆయుధమని ఎమ్మెన్నార్ ఫౌండేషన్ అధ్యక్షుడు ముప్పిడి నాగేశ్వరరెడ్డి తెలిపారు. శుక్రవారం బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు స్ఫూర్తిదాయకమైన సందేశం అందించారు. ఈ సందర్భంగా పుస్తకాలు పంపిణీ చేశారు.

యుటిఎఫ్ మండల అధ్యక్షునిగా దేవిడ్ రాజు



ప్రజాశక్తి -గంపలగూడెం: గంపలగూడెం మండలం యుటిఎఫ్ నూతన కార్యవర్గ ఏకగ్రీవమైంది. గురువారం తోటమూలలోని యుటిఎఫ్ కార్యాలయంలో జరిగిన కౌన్సిల్ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. యుటిఎఫ్ మండల అధ్యక్షులుగా ఎస్ దేవిడ్ రాజు, ప్రధాన కార్యదర్శిగా గొర్రాజు కోటేశ్వరరావు, ఉపాధ్యక్షుడుగా మోదుగు సుధాకర్, సహాధ్యక్షురాలుగా మోదుగు జ్యోతి, కార్యదర్శులుగా పోతురాజు కృష్ణయ్య, పోతురాజు ఏడుకొండలు, కోట రాధాకృష్ణ, బండి నారాయణ, కంప రాజారావు, జి శ్రీనివాసరావు, చెల్లపల్లి రమేష్, కోట శివలక్ష్మిని ఎన్నుకున్నారు.

పుస్తక పఠనంతో జ్ఞానం

ప్రజాశక్తి-గంపలగూడెం: పుస్తక పఠనంతో జ్ఞానం పెరుగుతుందని గంపలగూడెం సర్పంచ్ కోట పుల్లమ్మ తెలిపారు. స్థానిక గ్రంథాలయ శాఖ నందు వారోత్సవాలకు సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలన్నారు. అనంతరం పుస్తక పఠనంపై అవగాహన కల్పించారు.

ఫొటో గ్రాఫర్లను ఆదుకోవాలి

ప్రజాశక్తి-వీరులపాడు : వీరులపాడు మండలం అల్లూరు మామిడి తోటలో కంచికచర్ల, వీరులపాడు మండలాల ఫోటోగ్రాఫర్స్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ వారు శ్రీ లక్ష్మీ ప్రసన్న స్టూడియో కృష్ణ అధ్యక్షతన వన సమారాధన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. జుజ్జూరుకు చెందిన శ్రీ లక్ష్మీ ప్రసన్న స్టూడియో నిర్వాహకులు కావేటి కృష్ణ మాట్లాడుతూ.. ప్రభుత్వం ఫొటోగ్రాఫర్లను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కంచికచర్ల మండలంలోని కృష్ణ స్టూడియో, గాయత్రి స్టూడియో, పద్మాలయా స్టూడియో, వీరులపాడు మండలంలోని స్నేహ స్టూడియో, వెంకట రమణ స్టూడియో, శ్రీ లక్ష్మీ ప్రసన్న స్టూడియో నిర్వాహకులు పాల్గొన్నారు.

వ్యక్తిత్వ వికాసంపై అవగాహన

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు శ్రీవాహిని ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, సానుకూల ఆలోచనా ధోరణిని అభివృద్ధి చేయడానికి ఉద్దేశించిన "న్యూరో-లింగ్విస్టిక్ ప్రోగ్రామింగ్"పై ఐదు రోజులపాటు నిర్వహించనున్న ఆడ్-ఆన్ సర్టిఫికేట్ ప్రోగ్రామ్ శుక్రవారం ప్రారంభమైంది. ప్రముఖ ఎన్ఎల్‌పి ట్రైనర్ ప్రొఫెసర్ గమనం.. ప్రేరణాత్మక ప్రసంగాల్లో విశేష అనుభవం కలిగిన పోట్రూ నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థుల వ్యక్తిత్వాన్ని సమగ్రంగా తీర్చిదిద్దడంలో, వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో, సమర్థవంతమైన కమ్యూనికేషన్ నైపుణ్యాలను అలవర్చడంలో ఈ కార్యక్రమం దోహదపడుతుందని తెలిపారు.

సమాజ ప్రగతికి గ్రంథాలయాలు దోహదం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పట్టణంలోని గ్రేడ్ 1 గ్రంథాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఘనంగా ప్రారంభించారు. తొలుత ప్రథమ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ.. సమాజ ప్రగతికి గ్రంథాలయాలు దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్



చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కౌన్సిలర్లు గొట్టే నాగరాజు, పేరం సైదేశ్వరరావు, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఇనుపనూర్తి రాజు, పితాని శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.



బూత్ కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ సమీపంలోని ఉక్కుకళావేదికలో శుక్రవారం టిడిపి మండల, పట్టణ, క్లస్టర్, యూనిట్, బూత్, వార్డు, గ్రామ, అనుబంధ కమిటీల ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు పార్టీ సిద్ధాంతాలను కాపాడుతూ, ప్రజలకు సేవ చేయడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఇటీవల విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి దేవస్థానం డైరెక్టర్‌గా నియమితులైన జొన్నలగడ్డ గ్రామానికి చెందిన మన్నే కళావతి, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన జగ్గయ్యపేటకు చెందిన కర్రి శేషగిరిరావు (చిన్న), వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన చిల్లకల్లు గ్రామానికి చెందిన తాళ్లూరి పార్వతిలను ఎమ్మెల్యే రాజగోపాల్ శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, ముల్లంగి రామకృష్ణారెడ్డి, కొరారు సత్యనారాయణ ప్రసాద్, నూకల కుమార్ రాజా, తదితరులు పాల్గొన్నారు.

షేర్ మహమ్మద్ పేటలో చోరీ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: తాళం వేసిన ఇంట్లో దొంగలు ప్రవేశించి నగదు, బంగారం, వెండి దొంగిలించిన సంఘటన మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో జరిగింది. సేకరించిన సమాచారం మేరకు మండలంలోని షేర్ మహమ్మద్ గ్రామానికి చెందిన నూతనపాటి రాధాకృష్ణ తన భార్యతో కలిసి ఈ నెల 12న ఖమ్మంలో పెళ్లికి వెళ్లారు. అనంతరం ఈ నెల 13వ తేదీ రాత్రి తిరిగి ఇంటికి వచ్చారు. ఇంటికి తాళాలు తీసి ఉండటాన్ని గమనించిన తలుపులు తీసి లోనికి వెళ్లి చూడగా బీరువాను పగలగొట్టి బీరువాలో గల రూ.15 వేలు నగదు, 8 గ్రాముల బంగారం, 5 తులాల వెండిని దొంగిలించినట్లు గుర్తించి చిల్లకల్లు పోలీసులకు సమాచారం అందించారు. రాధాకృష్ణ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్యవైశ్యుల వనసమారాధన

ప్రజాశక్తి-వీరులపాడు : వీరులపాడు మండలం ఆర్యవైశ్య 35వ కార్తీక వన సమారాధన అల్లూరు గ్రామంలోని మామిడి తోటలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు చిన్ని రామ సత్యనారాయణ, ఎన్టీఆర్ జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి నాళ్ళ సత్యంబాబు పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో పమిడిమర్రి పెద్ద జగన్, పమిడిమర్రి చిన్న జగన్, సీతారామయ్య, పబ్బతి రాజా, దూపుగుంట్ల సాంబశివరావు, పాల్గొన్నారు.



శ్రీ చైతన్యలో చిల్డ్రన్స్‌డే వేడుకలు

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు : పెనుగంచిప్రోలు మండలం అనిగండ్లపాడు గ్రామంలోని శ్రీ చైతన్య హైస్కూల్లో శుక్రవారం చిల్డ్రన్స్ డే వేడుకలు ఘనంగా ఏర్పాటు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు దేశం కోసం పాటుపడిన మహనీయులను, విభిన్న సంస్కృతులను తెలియజేసేలా వేషధారణలు, విద్య, సమయం, సమాజంలోని విలువలను తెలుపుతూ పాటలు, చిరు నాటికలతో అలరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ నగేష్, నరేష్ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు

జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం



పామర్రులో...

ప్రజాశక్తి-పామర్రు : 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా పామర్రు గ్రేడ్ 2 శాఖా గ్రంథాలయంలో పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా ముఖ్యఅతిథిగా పాల్గొని గ్రంథాలయంలో నూతన కంప్యూటర్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిని ఎం.ఝాన్సీ రాణి, జిల్లా ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ వల్లూరు పల్లి గణేష్, పామర్రు పంచాయతీ సభ్యుడు మంతెన రామాంజనేయులు, ఏఎంసీ డైరెక్టర్ వీరాంజనేయులు, పట్టణ టిడిపి అధ్యక్షుడు పరసా సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండల పరిధిలోని జమీగొల్వేపల్లిలో శాఖా గ్రంథాలయంలో జరిగిన వేడుకల్లో గ్రామ సర్పంచ్ రాయవరపు శాంత, గ్రంథాలయ అధికారి వి.నాగ సురేష్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం)** : గన్నవరం ప్రధమశ్రేణి శాఖా గ్రంథాలయంలో సర్పంచ్ పాలడుగు శివరామ దుర్గా ప్రసాద్ (నాని) జ్యోతి వెలిగించి ప్రారంభించారు. గ్రంథాలయ అభివద్ధి కమిటీ అధ్యక్షులు నర్రా సీతారామారావు, గ్రంథాలయాధికారి కె. నాగరాజు, ఎంపీడీఓ టి స్వర్ణలత, అభివద్ధి కమిటీ వైస్ ప్రెసిడెంట్ గన్నే వెంకట్రావు, గన్నవరం మాజీ సర్పంచ్ గుడపాటి తులసి మోహన్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గూడూరు** : గూడూరు మండలం మల్లవోలులో జరిగిన వారోత్సవాల్లో అంతర్జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ యూత్ ప్రెసిడెంట్ పడవల మోహన్ త్రినాథ్, మాజీ సర్పంచ్ కోనపరెడ్డి పెద్దిరాజులు, హైస్కూల్ హెచ్ఎం మురళి ఉదయ్ కుమార్ భాష్యం, ఎలిమెంటరీ స్కూల్ హెచ్ఎం రాంబాబు, అశోక్, లైబ్రరీ ఇన్‌చార్జ్ సురేష్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు** : వారోత్సవాలను గుడ్లవల్లేరు ద్వితీయ శ్రేణి శాఖ గ్రంథాలయంలో ఎంపీడీవో మహమ్మద్ ఇమ్రాన్ శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఫ్యాషన్ డ్రెస్ కాంపిటీషన్ పోటీలను, దేశభక్తి గీతాలు పోటీలను నిర్వహించారు. విజేతలను ఎంపిక చేశారు. గ్రామ కార్యదర్శి ఏ జి ఎల్ నరసింహారావు, గ్రంథాలయ అధికారిని వాణి పాల్గొన్నారు. **ప్రజాశక్తి-చల్లపల్లి** : విద్యార్థులు పాఠ్య పుస్తకాలతో పాటు గ్రంథాలయంలో పుస్తకాలు కూడా పఠనం చేయాలని చల్లపల్లి గ్రామ సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి విద్యార్థులకు సూచించారు. చల్లపల్లిలో జరిగిన వారోత్సవాల్లో గ్రంథాలయ అధికారి కుంభా గణేష్ కుమార్, విశ్రాంత ఉపాధ్యాయులు జీవి తాతారావు పాల్గొన్నారు. అనంతరం ఒకటి నుంచి ఐదు తరగతుల విద్యార్థులకు లెమన్ అండ్ స్పూన్, గన్నీ బ్యాగ్ ఆటలు ఆడించారు. **ప్రజాశక్తి-గుడివాడ** : షా గులాబ్‌చంద్ ప్రథమ శ్రేణి శాఖ గ్రంథాలయంలో జరిగిన వారోత్సవాల్లో గ్రంథాలయ సంస్థ రాష్ట్ర డైరెక్టర్ కృష్ణమోహన్, కీర్తికుమార్‌జీవత్, నిమ్మగడ్డ సత్యసాయి, చేకూరి జగన్‌మోహనరావు, డిపూటి డైరెక్టర్ పిఆర్ అహ్మద్, తెలుగుభాష వికాస సమితి సమన్వయకర్త డి.ఆర్.బి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ** : అవనిగడ్డ ప్రథమ శ్రేణి గ్రంథాలయం వద్ద జాతీయ జెండాను ఏఎంసి చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నవజీవన్ పాఠశాల, విజ్ఞాన్ విహార్ పాఠశాలల విద్యార్థులు విభిన్న వేషధారణలతో పాల్గొన్నారు. నవజీవన్ విద్యాసంస్థల కరస్పాండెంట్ కొండవీటి ఈశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు. **ప్రజాశక్తి కోడూరు** : కృష్ణా జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో గ్రంథాలయ అధికారిని వై. పుష్పలత, కోడూరు హై స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల** : మండలంలోని పాఠశాలలో, గ్రంథాలయాల్లో బాలల దినోత్సవం జరిపారు. మండలంలోని అగినపర్రు, పెనుముచ్చు, మేడూరు, కపులేశ్వరపురం, గురజాడ పమిడిముక్కల గ్రంథాలయాలలో వేడుకలు నిర్వహించారు. మేడూరులో బొబ్బ లావణ్య, కపిలేశ్వరం ప్రదీప్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.



గుడ్లవల్లేరులో...



పమిడిముక్కలలలో...



ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన

ప్రజాశక్తి-పమిడిముక్కల : ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా చూడాలని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అన్నారు. శుక్రవారం మండలంలోని కపిలేశ్వరపురం, గురజాడ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని సందర్శించి ధాన్యం కొనుగోలును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం అమ్మిన రైతులకు రైతులకు సకాలంలో డబ్బులను చెల్లించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గంటా సురేష్, జక్కా శ్రీనివాసరావు, బాబురావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



అలవెన్స్ ఇవ్వాలని వినతిపత్రం

ప్రజాశక్తి-మొవ్వ : మొవ్వ, ఘంటసాల, చల్లపల్లి మండలాలలో ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు రావలసిన అలవెన్స్ ఇవ్వాలని కోరుతూ శుక్రవారం యుటిఎఫ్ తరపున మొవ్వ ఎస్‌టిఓని కలిసి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మొవ్వ మండల యుటిఎఫ్ అధ్యక్షులు ఎం రవీంద్రబాబు, మొవ్వ మండల ప్రధాన కార్యదర్శి ఎం రత్నగిరి రావు, ఉపాధ్యాయులు శివ నాగరాజు, సుదీర్, నాగరాజు, లంకేశ్వరరావు, అలాగే ఘంటసాల మండలం ప్రధాన కార్యదర్శి ముమ్మినేని శ్రీనివాసరావు, లక్ష్మీ ప్రసాద్ పాల్గొన్నారు.

వ్యాధులపై అవగాహన

ప్రజాశక్తి-గూడూరు : గూడూరు మండలం జక్కంచెర్ల గ్రామపంచాయతీ పరిధిలో గ్రామ సర్పంచి ఆత్మూరి వెంకటరమణ, పంచాయతీ సెక్రెటరీ ఎం వీరరాఘవమ్మ ఆధ్వర్యంలో ఐఇసి మెటీరియల్‌తో హెల్త్ అవేర్నెస్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఫీవర్ సర్వే డోర్ టు డోర్ తిరిగి డెంగ్యూ, మలేరియా,చికెన్ గునియా వంటి వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మల్లవోలు పీహెచ్సీ మెడికల్ స్టాఫ్ సుబ్రహ్మణ్యం, ఆశా వర్కర కె సీతామహాలక్ష్మి, గ్రామప్రజలు పాల్గొన్నారు.



నెహ్రూకు నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

జవహర్‌లాల్ నెహ్రూకు నివాళి

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : నవభారత నిర్మాత ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు మాజీ ఏఐసీసీ అధ్యక్షుడు భారతరత్న భారత తొలి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ 136వ జయంతిని పురస్కరించుకుని కృష్ణా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం పట్టాభి భవనం నందు నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మచిలీపట్నం అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ అబ్దుల్ మతీన్ మాట్లాడుతూ బ్రిటిష్ వారి హయాంలో ఛిన్నాభిన్నం అయిన భారతదేశాన్ని నెహ్రూ తన 17 సంవత్సరాల పదవీకాలంలో అభివృద్ధి పథంలో పరుగులు పెట్టించారన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ కోకా ఫణి భూషణ్, షేక్ అయూబ్, చిలుకోటి ప్రసాద్, సయ్యద్ నూరుద్దీన్, నల్లబోలు శామ్యూల్ పాల్గొన్నారు.

నిధులు మంజూరుపట్ల హర్షం

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ముస్లిం మైనార్టీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి పని చేస్తోందని మచిలీపట్నం నియోజకవర్గ టీడీపీ మైనార్టీ సెల్ నాయకులు అన్నారు. భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి రోజున ముస్లిం మైనార్టీల సంక్షేమానికి రూ.90కోట్లు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 5వేల మసీదులకు సంబంధించి ఇమామ్, మౌజమ్‌లకు గత 12 నెలలుగా పెండింగ్ లో ఉన్న వేతనాలను చెల్లించడం హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ డా. హసీమ్ బేగ్, టీడీపీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు సయ్యద్ ఖాజా, మైనార్టీ సెల్ నాయకులు ఇలియాస్ పాషా, అబ్దుల్ అజీమ్, ఆసీఫ్ పాషా, షేక్ బాజానీ పాల్గొన్నారు.

పలుచోట్ల బాలల దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-గుడివాడ : స్థానిక రాజేంద్ర నగర్‌లోని విద్యా వికాస్ హైస్కూలో నిర్వహించిన బాలల దినోత్సవంలో విద్యావికాస్ డైరెక్టర్ కొమినేని సాంబశివరావు, రేష్మాచౌదరి, పాఠశాల హెచ్ఎం చాట్రగడ్డ నాగమల్లేశ్వ రరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.అలాగే స్థానిక రాజేంద్రనగర్‌లోని విద్యాలయ ఇంగ్లీషు మీడియం హైస్కూల్‌లో జరిగిన బాలల దినోత్సవంలో అడిషనల్ జుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ డి.ఆరుంధతి, పాఠశాల డైరెక్టర్ బొప్పన విజయభాస్కర్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు టి.శ్రీనివాసులు, 1టౌన్ ఎస్ఐ గౌతమ్ పాల్గొన్నారు. అలాగే రూరల్ మండలంలోని చిరిచింతల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో జరిగిన బాలల దినోత్సవ వేడుకల్లో ఎంఇఓ బి.బాలాజీ, గ్రామ సర్పంచ్ తోట వీరరామయ్య, పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ కర్రె రమ్య,విద్యార్థులు పాల్గొన్నారు.**ప్రజాశక్తి-ఉయ్యూరు** : స్థానిక గ్రంథాలయ అభివద్ధి కమిటీ చైర్మన్ గూడపాటి రమేష్.. నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే జవహర్ లాల్ నెహ్రూ జయంతిని మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల పరిషత్ అభివద్ధి అధికారి జివిస్వి శేషగిరిరావు మాట్లాడారు. ఇఓపిఆర్డి కోటేశ్వరావు పలువురు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మొవ్వ** : మొవ్వలో మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మొవ్వ సర్పంచ్ తూము పూర్ణచంద్రరావు, గ్రంథాలయ అధికారి టి కష్ణకుమారి, మండవ కోటేశ్వరరావు (బుజ్జి), బార్లపూడి నీటి సంఘాల అధ్యక్షుడు టిడిపి నాయకులు తాతినేని పూర్ణచంద్రరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - నందివాడ** : స్థానిక పోలుకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి డేవిడ్ రత్నరాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి.మణి, ఉపాధ్యాయులు ప్రసాద్ ,బేబీ ,వనజ పాల్గొన్నారు.**ప్రజాశక్తి-చల్లపల్లి** : చల్లపల్లి మండల కేంద్రంలోని నారాయణరావు నగర్ ఒకటవ నెంబర్ అంగన్వాడీ కేంద్రంలో నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అంగన్వాడీ కార్యకర్త షేక్ ముత్తాజ్ బేగం, సహాయకురాలు అంబటి లలిత పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పామర్రు** : మానవతా స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని రాపర్ల గ్రామంలో మదర్ తెరిస్సా పాఠశాలలో శుక్రవారం జరిగిన బాలల దినోత్సవం కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు లైన్స్ క్లబ్ సభ్యులు డాక్టర్ సిహెచ్ ధర్మవీర్, మానవతా అధ్యక్షులు ఎం.త్రివిక్రమ రావు, సంస్థ చైర్మన్ పిఎంఎస్ ప్రసాద్ పాల్గొన్నారు.అలాగే స్థానిక ఏఎన్ఎం ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఏ పూర్ణచంద్ర రెడ్డి,ప్రధానోపాధ్యాయులు సామ్యూల్ పాల్గొన్నారు.



గుడివాడ విద్యా వికాస్ హైస్కూలో వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

గౌరిశంకరస్వామి దేవస్థానం హుండీ ఆదాయం రూ.3.90 లక్షలు

ప్రజాశక్తి-గుడివాడ : స్థానిక గౌరీశంకర్‌పురంలో ఉన్న శ్రీగౌరీశంకర్‌స్వామి వారి దేవస్థానంలో భక్తులు సమర్పించి కానుకలు శుక్రవారం లెక్కించగా రూ 3,92,632 ఆదాయంగా వచ్చినట్లు దేవాలయం ఇఓ కుందుల వేణుగోపాలరావు తెలిపారు. దేవాదాయ శాఖ అధికారి ఉయ్యూరు సుధాకర్ పర్యవేక్షణలో ఆలయ కార్యనిర్వహణాధికారి కందుల వేణుగోపాలరావు ఆధ్వర్యంలో ధర్మకర్తల మండలి చైర్మన్ సభ్యుల సమక్షంలో తెరచి హుండీలను లెక్కించారు.

భవిత పాఠశాల పరిశీలన

ప్రజాశక్తి-మొవ్వ : మండలకేంద్రమైన మొవ్వలో ప్రత్యేక అవసరాలు కలిగిన బాల బాలికలకు నిర్వహించే భవిత పాఠశాలను మొవ్వ న్యాయస్థానం న్యాయమూర్తి స్వర్ణలతా శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆ పిల్లలకు శిక్షణను ఇచ్చే ఐఈఆర్‌టి సేవలను అభినందించారు. అలాగే భవిత పాఠశాలలోని విద్యార్థులతోపాటు ఎంపీ ఎలమెంటరీ పాఠశాలలోని పిల్లలకు తినుబండారాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయస్థాన సిబ్బందితోపాటు ఐ ఈ ఆర్ టి లు కే వాణిశ్రీ, పి నాగసాయిశ్రీ, ఎలిమెంటరీ స్కూల్ ఇంచార్జ్ ఉపాధ్యాయులు హుస్సేన్ పాల్గొన్నారు.

నేడు జోడు గుడుల ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం



ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : మచిలీపట్నం శ్రీ విశ్వేశ్వర, వెంకటాచల స్వామి వార్ల జోడు గుడుల దేవస్థాన నూతన ఆలయ అభివృద్ధి కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవంలో అందరూ పాల్గొనాలని జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డంరాజు తెలిపారు. శనివారం 10 గంటలకు జోడుగుడుల ప్రాంగణంలో అభివద్ధి కమిటీ ప్రమాణ స్వీకారం జరుగుతుందని, ఆలయ అభివద్ధికి భక్తులు తమ వంతు సహకారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం నూతన చైర్మన్‌గా ప్రమాణం చేయనున్న దేవనూరి వీరబాబు, సభ్యులు తోట పవన్, నాగ వెంకట దుర్గాప్రసాద్,అద్దేపల్లి విశ్వేశ్వర శాస్త్రి, చింత శ్రీనివాస్,సురగాని నాగమణి జన్ను వెంకటేశ్వరరావు, దింట కుర్తి వరప్రసాద్,కొండపర్తి రామాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలి

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : పాఠశాలలో చదువుతున్న సబ్జెక్టుల్లోని సారాంశాన్ని అర్థం చేసుకొని విద్యార్థులు శాస్త్రవేత్తలుగా, పరిశోధకులుగా ఎదగాలని సిబిఎస్ఇ రీజినల్ ఆఫీసర్ పి రమేష్ అన్నారు.



ఎడ్యు కార్నివాల్ 2కె25 పేరుతో చిట్టూరి హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన అకడమిక్ ఎక్స్ పోను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ అనుభవ పూర్వకంగా ప్రయోగాలతో విద్య నేర్చుకోవాలని అన్నారు. ఆటపాటలతో స్వేచ్ఛాయుత వాతావరణంలో నేర్చుకున్న విద్య విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతుందని తెలిపారు. ప్రిన్సిపాల్ పి హారిక మాట్లాడుతూ తాము చదువుకున్న విద్యా విషయక అంశాలను విద్యార్థులు ప్రాజెక్టులుగా, మోడల్స్‌గా తీర్చిదిద్దినట్లు చెప్పారు. కమిటీ కార్యదర్శి డి.సుజాత మాట్లాడుతూ విద్యార్థుల పరిపూర్ణ వికాసానికి ప్రాధాన్యత ఇస్తూ తమ పాఠశాలలో విద్యా ప్రణాళిక అమలు చేస్తున్నట్లు చెప్పారు. కమిటీ ఉపాధ్యక్షులు యువి.పుల్లారావు, ప్రత్యేక అధికారి డాక్టర్ కె రామకృష్ణ, కెబిఎన్ కళాశాల కార్యదర్శి డాక్టర్ టి.శ్రీనివాసు, హిందూ హైస్కూల్ కమిటీ ఆడిటర్ జి. గంగాధర్, కమిటీ సభ్యులు ఎ రామకృష్ణారావు, హిందూ హైస్కూల్స్ కమిటీ పరిపాలనాధికారి డాక్టర్ వి నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

క్యాంపస్ సెలక్షన్స్‌లో కెబిఎన్ విద్యార్థులకు ఉద్యోగాలు

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : రాత పరీక్ష, ఇంటర్వ్యూ తదితర విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి తమ విద్యార్థులు వివిధ మల్టీ నేషనల్ కంపెనీలు నిర్వహించిన క్యాంపస్ సెలక్షన్స్‌లో ఉద్యోగాలకు ఎంపికైనట్లు కెబిఎన్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి కృష్ణవేణి అని చెప్పారు.



శుక్రవారం కళాశాలలో నిర్వహించిన అభినందన సభలో ఆమె మాట్లాడుతూ హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ కంపెనీలో తమ విద్యార్థిని జి.వైష్ణవి రూ.8 లక్షల ప్యాకేజీ తో ఎంపికైందన్నారు. ఏషియన్ పెయింట్స్ నిర్వహించిన ఇంటర్వ్యూలో శ్రీరంగ రాఘభట్టర్, జి చిరంజీవి రూ.6.3 లక్షల వార్షిక వేతనంతో ఎంపికైనట్లు చెప్పారు. కళాశాల ప్లేస్మెంట్ ఆఫీసర్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ డిగ్రీ మొదటి సంవత్సరం నుంచి విద్యార్థులకు కమ్యూనికేటివ్ ఇంగ్లీష్, రీజనింగ్ తదితర అంశాలలో ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. కళాశాల కార్యదర్శి డాక్టర్ టి శ్రీనివాసు, హిందూ హైస్కూల్స్ కమిటీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి నారాయణరావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. రామకృష్ణ, డాక్టర్ ఎం. వెంకటేశ్వరరావు, పి. ఎల్ రమేష్, అసిస్టెంట్ ప్లేస్మెంట్ ఆఫీసర్ రమేష్ విద్యార్థులను అభినందించి సత్కరించారు.

విద్యా వ్యవస్థ బలోపేతమే ప్రభుత్వ లక్ష్యం

- దూదేకుల కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా

ప్రజాశక్తి- విజయవాడ సిటీ : కూటమి సర్కార్ విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తుందని ఏపి దూదేకుల కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా అన్నారు. శుక్రవారం భవానీపురం, సాయి అన్నా గార్డెన్స్‌లో సుజనా ఫౌండేషన్, క్రిస్



ఆర్గనైజేషన్ సంయుక్త ఆధ్వర్యంలో బాలల దినోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దూదేకుల కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా పాల్గొని మాట్లాడుతూ పశ్చిమంలో విద్య వైద్య రంగాలను బలోపేతం చేస్తూ అంగన్వాడీలు, ప్రభుత్వపాఠశాలు, కాలేజీల్లో నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా ఎమ్మెల్యే సుజనా నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కోగంటి రామారావు, వికాస్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ ప్రెసిడెంట్ డాక్టర్ పరిమి, డాక్టర్ పరిమి నందు, ఎన్టీఆర్ జిల్లా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ రుక్సానా సుల్తానా బేగం, మిషన్ వాత్సల్య కోఆర్డినేటర్ లక్ష్మీ భార్గవి, అర్బన్ సీడీపీఓ జ్యోత్స్న, పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు..

రహదారి భద్రత నియమాలపై అవగాహన

ప్రజాశక్తి-విజయవాడ : ట్రాఫిక్ డిసిపి షిరీన్ బేగం ఆధ్వర్యంలో శుక్రవారం బెంజ్ సర్కిల్ సమీపంలోని చైతన్య కళాశాలలో విద్యార్థినీ విద్యార్థులతో రహదారి భద్రత నియమాలపై అవగాహనా కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ట్రాఫిక్ డి.సి.పి. మాట్లాడుతూ మోటార్ సైకిల్ వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కోరారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, డ్రైవింగ్ సమయంలో సెల్ ఫోన్ వాడకూడదని, రోడ్డు దాటే సమయంలో తప్పనిసరిగా సిగ్నల్స్ లను చూసుకోవాలని కోరారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడపకూడదని, ట్రిపుల్ రైడింగ్, ర్యాష్ డ్రైవింగ్ చేయకూడదని పేర్కొన్నారు. మీరందరూ భవిష్యత్తులో ఉన్నత చదువులపై ఫోకస్ చేయాలని కోరారు. రహదారి భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించేవిధంగా చూడాలని, దీనివలన ప్రమాదాలు చాలావరకు తగ్గుతాయని, రహదారి భద్రత - మనందరి బాధ్యత అని తెలియజేస్తూ, వాహనదారులందరు రహదారి భద్రత నియమాలు పాటించి పోలీస్ వారికి సహకరించాలని కోరారు.అనంతరం కళాశాల విద్యార్థులతో కలిసి కళాశాల నుండి బెంజ్ సర్కిల్ మీదుగా ఎన్.టి.ఆర్.సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు.





దేశభక్తి గీతాల విభావరి

విజయవాడ : జాతీయ ఉద్యమంలో ప్రముఖ పాత్ర వహించిన జాతీయ గీతం వందేమాతరం 150 సంవత్సరాల వేడుక శుక్రవారం రాత్రి స్థానిక గాంధీనగర్ కౌతా పూర్ణానందం కళావేదికపై జరిగింది. ఈకార్యక్రమంలో జిఆర్‌కె - పోలవరపు సాంస్కృతిక సమితి అధ్యక్షులు గోళ్ళ నారాయణరావు, ఆల్ ఇండియా ఘంటసాల చైతన్య వేదిక అధ్యక్షులు కోట వెంకటేశ్వరరెడ్డి, తెలుగు కళావాహిని అధ్యక్షులు సిహెచ్.చిట్టిబాబు, ప్రముఖ వాస్తు పండిట్ ప్రసూనారామన్, కె.డేవిడ్ రాజు తదితరులు అతిథులుగా పాల్గొని నేటికీ వందేమాతరం గీతం స్ఫూర్తిని కొనసాగించాల్సిన ఆవశ్యకతను వివరించారు. ఈసందర్భంగా- వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ హోల్డర్ నడకుదుటి సుజాతావర్మ, ప్రముఖ అభ్యుదయ గీతాల గాయకుడు ఆర్.పిచ్చయ్య, ఆకాశవాణి విజయవాడ స్టేషన్ సీనియర్ అనౌన్సర్ (రిటైర్డ్) నాటక రచయిత, డైరెక్టర్ మాడుగుల రామకృష్ణలను నిర్వాహకులు సత్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన దేశభక్తి గీతాలు, సినీ సంగీత విభావరి కార్యక్రమంలో లయన్ కొండేటి శ్రీ దుర్గా నాగమణి, నల్లపాడు పరమేశ్వరి, "జె.ఎన్.ఎస్." యూనస్, దీప్తి, కెవీవీ ఆనంద్, ఎం.మీనాకుమారి, రమ్జాన్ బీ తదితరులు పలు గీతాలు ఆసక్తిదాయకంగా ఆలపించారు.

అలరించిన "ఆకాశం నీ హద్దురా"

విజయవాడ : 'టిల్లూస్ ఈవెంట్స్' ఆధ్వర్యంలో ప్రముఖ గాయకుడు లక్ష్మణ్ నాయక్ (సంస్థ అధినేత) ఆధ్వర్యంలో "ఆకాశం నీ హద్దురా" మకుటంతో శుక్రవారం రాత్రి స్థానిక గాంధీనగర్ ఆశీష్ స్టూడియోలో సినీ సంగీత విభావరి ప్రేక్షక జనరంజకంగా సాగింది. కార్యక్రమంలో ప్రముఖ ఔత్సాహిక గాయనీ గాయకులు పరుచూరి రాజు, సుమలత, మహేశ్వరి, సీతాదేవి, రేష్మ, కృష్ణకుమారి, ప్రశాంతి, వెంకటేష్, మల్లేశ్వరరావు, సుబ్రహ్మణ్యశర్మ, గోవింద్, పార్థసారథి, రాయరాజు, బ్రహ్మం, జోసెఫ్, ప్రశాంతి, ఎస్. నాగేంద్రరావు, ఎ.జయప్రభు, (విఎంసి) శ్రీనివాస్ తదితరులు పాడిన పాటలకు మంచి స్పందన లభించింది. అతిథులుగా ఆశయ్య (డిప్యూటీ కలెక్టర్), కె. డేవిడ్ రాజు, డా. పరుచూరి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

లాహిరి.. లాహిరి.. లాహిరిలో...

విజయవాడ : శుక్రవారం మధ్యాహ్నం గాంధీనగర్ ఆశీష్ స్టూడియోస్ లో 'లియానా దీప్తి ఈవెంట్ (సీజన్ - 2) "లాహిరి.. లాహిరి.. లాహిరిలో.." మకుటంతో ప్రముఖ గాయకులు జి.కుమారి, కె.అనూరాధ దీప్తి (సంస్థ అధినేత్రిలు) ఆధ్వర్యంలో సినీ సంగీత విభావరి అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో జరిగింది. ప్రముఖ ఔత్సాహిక గాయనీ గాయకులు కె. ప్రభాకర్ శర్మ, వరప్రసాద్, పాలపర్తి శ్రీనివాస్, పవన్ కుమార్, మున్నాభాయ్, టి.చంద్రశేఖర్, రవి, మహాలక్ష్మి, సుకన్య వీరేశం, రవిశంకర్, రవి, స్టూడియోస్ అధినేత సూర్య తదితరులు పాడిన పాటలు ప్రేక్షకుల్ని ఆనందపరిచాయి. మ్యాంగో శ్రీనివాస్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. మాడుగుల రామకృష్ణ కూడా నిర్వాహకుల్ని, గాయనీ గాయకుల్ని అభినందించారు.

భవన నిర్మాణ కార్మికుల నిరసన

విజయవాడ : ఈనెల 20న జరిగే ధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) విజయవాడ తూర్పు సిటీ కమిటీ ఆధ్వర్యాన శుక్రవారం మొగల్రాజపురం 7వ డివిజన్ కార్మికుల అడ్డా వద్ద నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి వి.బి.రాజు, గౌరవాధ్యక్షులు వి.గురుమూర్తి, మురారి, నగర నాయకులు పి.మురహరి, విజయ్ కుమార్, ధర్మారావు, రాము పాల్గొన్నారు.



16న అంబేద్కర్‌వాదుల రాష్ట్ర సదస్సు

విజయవాడ : ఈ నెల 16వ తేదీన రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యాన అంబేద్కర్‌వాదుల రాష్ట్ర సదస్సు నాగార్జున సాగర్‌లో జరుగుతుందని ఇండియన్ అంబేద్కర్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఉప్పులేటి తారకప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈసదస్సులో ముఖ్య అతిథులుగా ఆర్‌పిఐ జాతీయ అధ్యక్షులు భీంరావు యశ్వంత్ అంబేద్కర్, రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఉప్పులేటి దేవీ ప్రసాద్ పాల్గొంటారని తెలిపారు. అంబేద్కర్ అభిమానులు, ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని సదస్సును విజయవంతం చేయాలని ఆయన కోరారు.



బాలల దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : విద్యాధరపురం అరవింద వీధిలో బెజవాడ రాజారావు హైస్కూల్‌లో బాలల దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ బెజవాడ రాజారావు మాట్లాడుతూ దేశ తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవం జరుపుకుంటున్నామని గుర్తు చేశారు. లక్ష్యాన్ని సాధించలేని జ్ఞానము నిరుపయోగమైనదని విద్యార్థులకు వివరించారు. సెక్రటరీ శ్యామ్ ప్రకాష్ చిన్నారుల సంక్షేమం, విద్య వారి హక్కుల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడం బాలల దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రసన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇఎస్ఐ ఉచిత వైద్య శిబిరం

విజయవాడ : ఈస్ట్-టౌన్ ఈఎస్ఐ డిస్పెన్సరీ ఆధ్వర్యంలో శుక్రవారం విశాలాంధ్ర ప్రధాన కార్యాలయం చంద్రం బిల్డింగ్‌లో పత్రికా ఉద్యోగులు, కార్మికులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈఎస్ఐ ఆసుపత్రి వైద్యులు, సిబ్బందితో పాటు సెంటర్ ఫర్ సైట్ ఐ హస్పటల్, అను హాస్పిటల్స్ ఇతర కార్పొరేట్ ఆసుపత్రుల వైద్య సిబ్బంది ఈ శిబిరంలో వైద్య సేవలు అందించి పరీక్షలు జరిపి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈఎస్ఐ గుణదల ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు ఎం.మురళీకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఈఎన్‌టీ స్పెషలిస్ట్, ఇంచార్జి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కె.నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-మైలవరం : బాలల దినోత్సవాన్ని శుక్రవారం మైలవరంలో ఘనంగా నిర్వహించారు. బాలల దినోత్సవం పురస్కరించుకొని స్థానిక లీలావతి గిరిజన పాఠశాల విద్యార్థులు మైలవరం ప్రభుత్వాసుపత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్ అందజేశారు. వివేకానంద పాఠశాలలో ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు నిర్వహించారు. చిన్నారులు వివిధ వేషధారణలతో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.

జగ్గయ్యపేట: స్థానిక విజ్ఞాన్ విద్యా సంస్థలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ తన్నీరు సుధారాణి మాట్లాడుతూ బాల్యం అనేది అమూల్యమైన వరమని, పిల్లలను జాతి సంపదగా భావించి వారి భవితవ్యానికి అందరూ కృషి చేయాలని తెలిపారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. పట్టణంలోని నాగార్జున హైస్కూల్ లో ప్రిన్సిపల్ సిహెచ్ కృష్ణయ్య నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం ఆటలపోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.

ఇబ్రహీంపట్నం: గుంటుపల్లి డాన్ బోస్కో స్కూల్ (సిబిఎస్) లో వార్షిక క్రీడా దినోత్సవం, బాలల దినోత్సవం ఎంతో ఉత్సాహంగా నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలతో వేడుకలు ప్రారంభమయ్యాయి. క్రీడా జ్యోతిని ఫాదర్ జార్జ్ (కరస్పాండెంట్) వెలిగించారు. క్రీడా కార్యక్రమాలకు ప్రారంభం పలికిన ఫాదర్ ప్రకాష్ (స్టేట్ బోర్డు ప్రిన్సిపల్) విద్యార్థులను అభినందించారు. అన్ని క్రీడలు, అథ్లెటిక్స్ సాంస్కృతిక కార్యక్రమాలను ఫాదర్ సందీప్ (సిబిఎస్ ప్రిన్సిపాల్) విజయవంతంగా నిర్వహించారు.

ఇబ్రహీంపట్నం: కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఉన్న జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ప్లస్ లో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. నెహ్రూ చిత్రపటానికి ప్రధానోపాధ్యాయిని బి హెచ్ హేమలత పుష్పాలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్ పోటీలు, టగ్ ఆఫ్ వార్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎం సి చైర్ పర్సన్ బాజీ బీ, పాల్గొన్నారు. కొటికలపూడిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు..ఈ వేడుకల్లో గత రెండు రోజుల్లో పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ఆటల పోటీలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.